teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 255 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 19 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఏసీబీ ఎదుట హాజరుకానున్న ఏస్‌నెక్స్ట్‌జెన్, గ్రీన్‌కో ప్రతినిధులు

ఎలక్టోరల్ బాండ్స్ పై విచారణ జరగనున్నట్లు సమాచారం




హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఫార్ములా -ఈ కారు రేసు కేసు దర్యాప్తులో భాగంగా శనివారం ఏసీబీ అధికారుల ఎదుట ఏస్‌నెక్స్ట్‌జెన్, గ్రీన్‌కో ప్రతినిధులు విచారణకు హాజరుకానున్నారు.

మిగతా 2 లో

# ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ...?

## నిర్వహణ.. నియామకాలు.. నిధులలో అక్రమాలు..?




బిల్లులు ఘనం.. ఖర్చుల్లో తీవ్ర ఆరోపణలు
అభియోగాలతో పాత సంస్థ తొలిగింపు
అదే స్థానంలో ప్రస్తుతం ఓ సంస్థ నిర్వహణ..?
అడ్డుకట్ట వేయలేకపోతున్న నియంత్రిత వ్యవస్థ
ప్రజా ప్రయోజన కేంద్రాల పేరుతో ఇష్టారాజ్యం..?

రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ద్వారా తెలంగాణలో ఓ ఎన్జిఓ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా ప్రజలలో ఆర్థిక స్వావలంబనపై అవర్నెస్ ప్రోగ్రాం నడుపుతున్నది. దీనికి గాను అట్టి సంస్థకు ప్రోగ్రాం నిర్వహణకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నాయి బ్యాంకింగ్ సంస్థలు. బిల్లులు ఘనమే.. ఖర్చుల్లో లోటు పాట్లు ఉన్నట్లు తీవ్ర స్థాయి ఆరోపణలు వెలువేత్తుతున్నాయి.




కనువిప్పు కలిగేలా వాస్తవాలను వరుస కథనాలతో రాష్ట్ర ప్రజల ముందుకు తీసుకురాబోతుంది మీ తీన్మార్ తెలుగు దినపత్రిక.

02



కొత్త రేషన్ కార్డుల జారీపై గందరగోళం..

# సర్కార్ క్లారిటీ

లిస్ట్‌లో పేరు లేకపోతే ఆందోళన చెందొద్దు
అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తాం
కార్డుల జారిపై వివరణ ఇచ్చిన మంత్రి ఉత్తమ్

కొత్త రేషన్ కార్డుల జారీపై నెలకొన్న గందరగోళంపై తెలంగాణ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు రేషన్ కార్డుల జారీపై సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరణ ఇచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తామని లిస్ట్‌లో పేరు లేకపోతే ఆందోళన చెందొద్దని సూచించారు.

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి స్పష్టం చేశారు. కులగణన ఆధారంగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులు తీయడం ఉండదని క్లారిటీ ఇచ్చారు. పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లను చేరుస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై గందరగోళం నెలకొంది. కులగణన సర్వేలో ఉన్న వివరాలను ప్రాతిపదికగా తీసుకుని కొత్త రేషన్‌కార్డులకు అర్హులను ఎంపిక చేయడం, ఎలాంటి క్రాస్ చెక్ చేయకుండా గ్రామ పంచాయతీల్లో ముసాయిదా లిస్టులను ప్రదర్శించడంపై విమర్శలు

మిగతా 2 లో

## మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఏర్పాటు బిల్లుకు గవర్నర్ ఆమోదం

అనుగుణంగా లా సెక్రటరీ తిరుపతి గెజిట్ రిలీజ్

అమల్లోకి రానున్న వివరాలతో నోటిఫికేషన్ ఇవ్వనున్న శాఖలు




తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఏర్పాటు, శివారు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో కలుపుతూ ప్రభుత్వం పంపిన బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. అందుకు అనుగుణంగా లా సెక్రటరీ తిరుపతి గెజిట్ రిలీజ్ చేశారు. ఈ కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయన్న వివరాలతో

మిగతా 2 లో



## 50,000 గ్రామాల లబ్దిదారులకు 65 లక్షల ఆస్తి కార్డుల పంపిణీ

గ్రామీణ వర్గాల సాధికారత ఈ పథకం లక్ష్యం : ప్రధాని మోదీ


న్యూ ఢిల్లీ, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆస్తి యజమానులకు స్వామిత్వ పథకం కింద 65 లక్షల ప్రాపర్టీ కార్డులను పంపిణీ చేశారు. పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత

మిగతా 2 లో

## ఇంటర్ పరీక్షలు, ప్రాక్టికల్స్ నిర్వహనకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షల నిర్వహణలో కీలక సంస్కరణలకు బోర్డు శ్రీకారం

అక్రమాలకు అవకాశం లేకుండా చర్యలు




తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ప్రతి ఏటా ఇంటర్ పరీక్షలు అనగానే ఎన్నో ప్రశ్నలు మరెన్నో సందేహాలు. వాటన్నింటికి చెక్ పెట్టి లక్షల మంది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటోంది తెలంగాణ ఇంటర్ బోర్డు. పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు సమాయత్తం అవుతోంది. పరీక్షల నిర్వహణలో కీలక సంస్కరణలకు ఇంటర్ బోర్డు శ్రీకారం చుట్టింది. ప్రాక్టికల్స్ పరీక్షల్లో అక్రమాలకు

మిగతా 2 లో



## ఉగాదికి "గద్దర్" సినిమా అవార్డుల ప్రదానం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
అవార్డుల ప్రదానోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచనలు

02



## స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వానికి నివేదిస్తాం


హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వానికి నివేదిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టపై ఉన్న ఆలయ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అలాగే అక్కడ వున్న పర్కి చెరువు కబ్జాలకు కూడా స్థానికులు కమిషనర్‌కు చూపించారు. జగద్గిరి గుట్ట

మిగతా 2 లో

## లడ్డూ కౌంటర్లలో అగ్ని ప్రమాద ఘటనలపై కేంద్రం సీరియస్

టీటీడీ బోర్డును నివేదిక కోరిన కేంద్రం
టీటీడీ చరిత్రలో కేంద్రం జోక్యం చేసుకోవడం మొదటి సారి




న్యూ ఢిల్లీ, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తొక్కిసలాట, లడ్డూ కౌంటర్లలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలపై కేంద్రం సీరియస్ అయ్యింది. టీటీడీ బోర్డును కేంద్రం నివేదిక కోరింది. టీటీడీ

మిగతా 2 లో

## మంత్రి మండలి విస్తరణపై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు

స్థానిక సంస్థల ఎన్నికలలోపే కేబినెట్ విస్తరణకు అవకాశం
ముఖ్యమంత్రి రాష్ట్రానికి వచ్చాక చర్చిస్తాం

02






## తెలంగాణలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్లు

విస్తరణకు తెలంగాణ ఆర్టీసీ బోర్డు అనుమతి
97 డిపోలు బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు తెలంగాణ ఆర్టీసీ బోర్డు అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం

మిగతా 2 లో




## వారం రోజుల తర్వాత టీబీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటాం

నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారు
స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం
పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తాం
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటన

02

# ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ..?

తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ద్వారా తెలంగాణలో ఓ ఎన్జీఓ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా ప్రజలలో ఆర్థిక స్వావలంబనపై అవర్నెస్ ప్రోగ్రాం నడుపుతున్నది. దీనికి గాను అట్టి సంస్థకు ప్రోగ్రాం నిర్వహణకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నాయి బ్యాంకింగ్ సంస్థలు. బిల్లులు ఘనమే.. ఖర్చుల్లో లోటు పాట్లు ఉన్నట్లు తీవ్ర స్థాయి ఆరోపణలు వెలువేత్తుతున్నాయి. ప్రోగ్రాం సైతం తప్పుడు రిపోర్టింగ్ చేస్తున్నట్లుగా వినికిడి. కాగా ఈ సంస్థకు ముందు మరో ఎన్జీఓ సంస్థ ఇదే ప్రోగ్రాం నిర్వహింస్తున్న సందర్భంలో తప్పుడు వ్యవహారాల ఆరోపణలు రాగా.. ఆరోపణలు రుజువై ఆ సంస్థను మధ్యలోనే రద్దు చేయడం జరిగింది. అదే తరహాలో ప్రస్తుత సంస్థ కూడా అదే దోవలో నడుస్తున్నట్లు ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. కాస్త ఆధారాలు ఉన్నప్పటికీ మరిన్ని బలమైన ఆధారాలకై తీన్మార్ దినపత్రిక ప్రయత్నం చేయగా ఫలితం లేకపోయింది, దీనికి కారణం ఇట్టి కార్య నిర్వహణకు సంబందించిన సమాచారం కోరినప్పుడు ఎదురైన ఆటుపోట్లు, ఆలస్యం, నిర్లక్ష్యం, స్పందన లాంటి ఘటనలే నిదర్శనం. ఈ నేపథ్యంలో నియంత్రిత అధికార వర్గాల అండదండలా.. లేదా చూసి చూడనట్లు నిధులు మంజూరు చేశారా లేక అక్రమాలు బట్టబయలు అవుతాయ్ అని బయపడుతున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చట్టభద్ధంగా, అధికారిక ఉత్తర్వులతో ప్రజా ప్రయోజనార్థం నిర్వహించబడు ఏ కార్యక్రమం అయినను దానికి జవాబుదారితనం తప్పనిసరి. కానీ ఇక్కడ జవాబుదారి ఆనవాళ్లు కానరావడంలేదు. దీనికి కారణం కంచే చేను మేసింది అనే చందాన నియంత్రించాల్సిన వారే.. నిర్వాహకులకు నీడ కాస్తున్నట్లు తీన్మార్ దినపత్రిక స్టింగ్ ఆపరేషన్ లో భాగంగా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జవాబుదారితనాన్ని ప్రశ్నిస్తూ ఆరోపణలపై నియంత్రిత అధికార వర్గం కూడా విచారణ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేకపోలేదు.




## 50,000 గ్రామాల లబ్ధిదారులకు 65 లక్షల ఆస్తి కార్డుల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లోని 50 వేలకు పైగా గ్రామాల్లో ఆస్తి కార్డులు పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఈ రోజు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. స్వామిత్వ పథకం అమలులోకి వచ్చిన తర్వాత గత ఐదేళ్లలో రెండు కోట్ల 25 లక్షలకు పైగా ఆస్తి పత్రాలు జారీ చేశామన్నారు. సరైన ఆస్తి పత్రాలు లేకపోవడం వివాదాలకు కారణమయ్యే పెద్ద సమస్య అని మోదీ అన్నారు. ఆస్తికి సంబంధించిన సరైన డాక్యుమెంటేషన్‌లు బ్యాంకుల నుండి రుణాలు పొందేందుకు మరియు అక్రమ ఆక్రమణల నుండి రక్షించబడతాయని ఆయన అన్నారు. ఆస్తి పత్రాలు దేశంలోని వంద లక్షల కోట్ల రూపాయల ఆర్థిక సామర్థ్యాన్ని వెలికితీస్తాయని, ఇది ప్రజల ఆర్థిక సాధికారతలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. స్వమిత్వ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధికి మూల స్థంభంగా మారుస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్‌పై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, ఇప్పటివరకు 23 కోట్ల భూ ఆధార్ నంబర్లు జారీ చేశామని మోదీ తెలిపారు. గత ఏడెనిమిదేళ్లలో దేశంలో ఇప్పటికే 98 శాతం భూ రికార్డులను డిజిటలైజ్ చేశామన్నారు. ఆస్తి హక్కులు అందుబాటులోకి రావడంతో గ్రామపంచాయతీల సమస్యలు పరిష్కారమై ఆర్థికంగా బలోపేతం అవుతాయని సూచించారు. చెల్లుబాటు అయ్యే ఆస్తి పత్రాలు విపత్తు సంభవించినప్పుడు సరైన క్లెయిమ్ పొందడం కూడా సులభతరం చేస్తాయని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని ప్రధాని అన్నారు. మహిళా సాధికారత తమ ప్రభుత్వం దృష్టి కేంద్రంగా ఉందని, ప్రతి ప్రధాన పథకానికి మహిళలే కేంద్రంగా నిలుస్తారని ఆయన అన్నారు. స్వామిత్వ పథకం గ్రామ ప్రాంతాల్లోని ఆస్తి యజమానులకు హక్కుల రికార్డును అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సర్వేయింగ్ కోసం అధునాతన డ్రోన్ టెక్నాలజీ ద్వారా గృహాలకు హక్కుల రికార్డును అందించడం ద్వారా గ్రామీణ భారత ఆర్థికాభివృద్ధిని మెరుగుపరచడానికి 2020లో స్వామిత్వ పథకం ప్రారంభించబడింది. ఇది ప్రాపర్టీ మానిటైజేషన్‌ను సులభతరం చేస్తుంది, బ్యాంకు రుణాల ద్వారా సంస్థాగత క్రెడిట్‌కు ప్రాప్యతను అనుమతిస్తుంది, ఆస్తి సంబంధిత వివాదాలను తగ్గిస్తుంది మరియు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆస్తి మదింపులు మరియు ఆస్తి పన్ను సేకరణకు మద్దతు ఇస్తుంది. ఇప్పటి వరకు మూడు లక్షల 17 వేలకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తయ్యాయని, లక్షిత ప్రాంతాలలో 92 శాతం పూర్తి చేశామన్నారు. పుదుచ్చేరి, అండమాన్ మరియు నికోబార్ దీవులు, త్రిపుర, గోవా, ఉత్తరాఖండ్ మరియు హర్యానాలలో ఈ పథకం పూర్తి స్థాయికి చేరుకుంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు అనేక కేంద్ర పాలిత ప్రాంతాలలో కూడా డ్రోన్ సర్వేలు పూర్తయ్యాయి.

## స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వానికి నివేదిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఆలయ సముదాయాలను, ఆలయ భూములను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఏవీ రంగనాథ్‌కి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ గోవిందరాజుల స్వామి ఆలయం కొలను, గుండం కబ్జా అవుతున్నట్టు పూజారి నరహరి వీడియోను కూడా చూసి ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. 2024 జూలైలో హైడ్రా ఏర్పాటు అయిందని, అంతకు ముందు నిర్మించిన నివాసాల జోలికి హైడ్రా వెళ్ళదని కమిషనర్ స్పష్టం చేశారు. కుల సంఘాల పేరిట ఆలయాల భూముల కబ్జాలకు చేసి స్వంతానికి వాడుకోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. కులసంఘాల పేరిట కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకోవడాన్ని కూడా సీరియస్‌గా తీసుకున్నారు. గూగుల్ మ్యాప్స్ పరిశీలించి 2024 జూలై తర్వాత వచ్చే కబ్జాలను గుర్తిస్తామని అన్నారు. కబ్జాదారులకు నోటీసులు ఇస్తామని చెప్పారు. హైడ్రా పోలీస్ స్టేషన్ కూడా 15 రోజుల్లో పని ప్రారంభిస్తుందని, కబ్జాదారుల నాన్ బెయిలబుల్ కేసులు పెడతామని హెచ్చరించారు. వచ్చే బుధవారం జగద్గిరి గుట్ట ఆలయ భూములతో పాటు పర్కి చెరువు కబ్జాలపై స్థానికులతో హైడ్రా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అన్ని ఆధారాలతో హైడ్రా కార్యాలయానికి వచ్చి పత్రాలు అందజేయాలని వారికి సూచించారు. పర్కి చెరువు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి చెరువు కబ్జా కాకుండా కాపాడాలని, అధికారులకు సహకరించాలని సూచించారు. స్థానికులు ఒక కమిటీగా ఏర్పడి దేవాలయ భూముల పరిరక్షణకు నడుం బిగించాలని కోరారు. ఈ రెండు కమిటీల వాట్సాప్ గ్రూప్‌లలో తనను యాడ్ చేసి సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇంత సమయాన్ని వెచ్చించి కబ్జాలకు పరిశీలించడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్‌కి అభినందనలు తెలిపారు.

## మంత్రి మండలి విస్తరణపై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి మండలి విస్తరణపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపే కేబినెట్ విస్తరణ ఉంటుందని అన్నారు. ఈ మంత్రివర్గ విస్తరణపై విదేశీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి వచ్చాక చర్చిస్తామని తెలిపారు. తాము చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని హైకమాండ్ చెప్పిందని అన్నారు. చేసిన పనిని చెప్పుకోవడానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేసీ వేణుగోపాల్ అడిగినట్లు తెలిపారు. ప్రజల డబ్బు వృథా అవుతుందని అందుకే పబ్లిసిటీ చేయడం లేదని వివరణ ఇచ్చినట్లు చెప్పారు. అంతేకాదు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులైన లబ్ధిదారుల ఎంపికను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.


## మావోయిస్టు పార్టీ కీలక నేత చొక్కారావు మృతి

**మరో 18 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు లేఖ విడుదల**

**స్వయంగా మావోయిస్టు పార్టీనే నిర్ధారణ**

**కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖ**





తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కీలక నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందారు. ఆయనతో పాటు మరో 18 మంది మావోయిస్టులు కూడా మృతిచెందారు. ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టు పార్టీనే నిర్ధారించింది. ఎన్నో ఏళ్లుగా దామోదర్ మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు ఆ పార్టీలో పనిచేశారు. దామోదర్‌తో పాటు ఏకంగా ఒకేసారి 17 మంది మృతి చెందడం మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బే అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆరు నెలల క్రితమే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన చొక్కారావుపై రూ.50 లక్షల రివార్డు ఉంది. ఆయనది ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం. చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా ఉన్నట్లు దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలు, ప్రాక్టికల్స్ నిర్వహనకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటోంది. హాల్ టికెట్ విడుదలను సైతం ముందుకు జరిపి వారం కాదు నాలుగు వారాల ముందే డౌన్ లోడ్ చేసుకునే ఆప్షన్ ఇవ్వనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్, మార్చి 5 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు మొత్తం 9.5 లక్షల మంది హాజరూ కానున్నారు.

**క్వశ్చన్ పేపర్ పై డిజిటల్ క్యూఆర్ కోడ్**

మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల్లో బోర్డు అధికారులు కీలక మార్పులు చేస్తున్నారు. క్వశ్చన్ పేపర్లలోని ప్రతి పేజీలో క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ డిజిటల్ నంబర్‌ను ముద్రించాలని నిర్ణయం తీసుకున్నారు. పేపర్ చివర్లలో దీన్ని ప్రింట్ చేయిస్తే అక్కడి వరకూ చింపి వాడుకునే చాన్స్ ఉంటుంది. దీంతో ప్రతి పేజీ మధ్యలో వాటిని ప్రింట్ చేయనున్నారు. దీంతో పేపర్ లీకేజీలకు ఆస్కారం ఉండదు. అంతే కాదు క్వశ్చన్ పేపర్లు ముందుగానే బయటకు రావడాన్ని అరికట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. క్యూఆర్ కోడ్, నంబర్ సాయంతో ఆ ప్రశ్నపత్రం ఎక్కడి నుంచి బయటకు వచ్చిందో ఈజీగా తెలుసుకునే అవకాశం ఉంది. దీంతో పేపర్ బయటకు తీసుకురావాలంటే అందరిలో భయం ఏర్పడుతుంది. ప్రస్తుతం క్వశ్చన్ పేపర్లను మాములుగానే పేపర్లలో ప్యాక్ చేసి పంపిస్తున్నారు. అయితే, వర్షాలకు అవి తడిచిపోయే అవకాశం ఉంది. ఈసారి తడవకుండా ఉండే కవర్లను వినియోగించాలని భావిస్తున్నారు. కొంతకాలంగా ప్రాక్టికల్స్ నిర్వహణపై అనేక విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇష్టానుసారంగా మార్కులు వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాక్టికల్స్ నిర్వహించే అన్ని కాలేజీల్లోని ల్యాబ్ లలో సీసీ కెమెరాలు పెట్టాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు కాలేజీ యాజమాన్యాలకు ఆదేశాలు ఇచ్చారు.

## తెలంగాణలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్లు

మొదటి పేజీ తరువాయి




ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్‌లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

1. పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయింపు
2. ములుగు జిల్లా: ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయింపు
3. ములుగు జిల్లా: ములుగులో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.5.11 కోట్లు కేటాయింపు
4. సూర్యాపేట జిల్లా: హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ.3.75 కోట్లు కేటాయింపు
5. ఖమ్మం జిల్లా: మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయింపు
6. ములుగు జిల్లా: మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ.51.00 లక్షలు కేటాయింపు
7. పెద్దపల్లి జిల్లా: మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయింపు
8. సూర్యాపేట జిల్లా: కోదాద వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.17.95 కోట్లు కేటాయింపు
9. 9. భూపాలపల్లి జిల్లా: కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

## కొత్త రేషన్ కార్డుల జారీపై గందరగోళం.. సర్కార్ క్లారిటీ

మొదటి పేజీ తరువాయి

వస్తున్నాయి. ఈ లిస్టుల్లో తమ పేర్లు లేకపోవడంతో ఆయాచోట్ల అర్హులు ఆందోళనకు దిగారు. పలుచోట్ల ఇప్పటికే కార్డులు ఉన్నోళ్ల పేర్లు మళ్లీ జాబితాల్లో దర్శనమిచ్చాయి. అర్హత లేని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు, వ్యాపారులు, సంపన్నులు, 7 ఎకరాలకు పైగా భూమి ఉన్న వారి పేర్లు కూడా లిస్టుల్లో కనిపించాయి. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్‌కార్డు లేని వారి పేర్లు జాబితాల్లో లేకపోవడంతో ఏం చేయాలో తెలియని జనం ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీల వద్దకు క్యూ కట్టారు. కొన్నిచోట్ల అధికారులను నిలదీయడమేగాక, సర్వేను అడ్డుకుంటామని హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో రేషన్ కార్డులు లేనోళ్లు వందకుపైగా ఉంటే, గ్రామ పంచాయతీల్లో పెట్టిన లిస్టుల్లో 50 మంది కూడా లేరు. అందులో ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నోళ్ల పేర్లు ఉండడంతో జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తమ పేర్లు కాకుండా అసలు ఊళ్లోనే లేని కుటుంబాలు, పక్క జిల్లాల్లో, వివిధ రాష్ట్రాల్లో నివాసముండే వారి పేర్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

## ఉగాదికి "గద్దర్" సినిమా అవార్డుల ప్రదానం

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఉగాదికి గద్దర్ (సినిమా) అవార్డులను ప్రదానం చేయాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం వెల్లడించారు. అవార్డుల ప్రదానోత్సవానికి ఏర్పాట్లు చేసుకోవాలని కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తామని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. అవార్డుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్టు చెప్పారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయ స్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని సూచించారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అవార్డుల ప్రదానం జరగలేదన్నారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ఏటా అందజేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ నిబంధనలపై కమిటీ చర్చించింది. గతంలో తెలుగు సినిమా రంగానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులు బహుకరించేవారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డుల సంప్రదాయం కొనసాగినప్పటికీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం సినిమా రంగానికి అవార్డులివ్వలేదు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత సినిమా రంగానికి తెలంగాణ యుద్ధనౌక గద్దర్ పేరుతో అవార్డులివ్వాలని నిర్ణయించింది.

## వారం రోజుల తర్వాత టీబీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటాం

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని, వారం రోజుల తర్వాత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ మాట్లాడారు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారు. వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయింది. బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరు చెప్పలేరు. కొత్త సభ్యత్వాలు, పోలింగ్ బూత్ కమిటీలు, మండల కమిటీలు పూర్తయ్యాయి. జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోంది. 600 మండల కమిటీలు పూర్తి చేస్తాం అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చాం. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదు బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి మూడు వాయిదాల నిధులు రాలేదంటే అందుకు కారణం స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడమే. రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? ఉచితాలు వద్దు అని బీజేపీ ఎక్కడా చెప్పలేదు. రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలు అమలు చేయాలి. కేంద్రానికి వచ్చే ఆర్థిక వనరులను బేరీజు వేసుకొని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. హైదరాబాద్‌లో ఏడు నెలలుగా వీధి దీపాలు కాలిపోతే నిధుల కొరత ఏర్పడింది. పునర్విభజన చట్టం ప్రకారం ఏపీకి నిధులు కేటాయించాం. తెలంగాణలో మద్యంపై వచ్చిన డబ్బులు కూడా డైవర్ట్ చేశారు. హైడ్రా కొత్తది కాదు గతంలో ఉన్నదానిని పేరు మార్చారు. మూసీ సుందరీకరణకు నిబంధనల మేరకు కేంద్రం నిధులు ఖచ్చితంగా ఇస్తాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఏర్పాటు బిల్లుకు గవర్నర్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు నోటిఫికేషన్ ఇవ్వనున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటీలుగా ఉన్న మహబూబ్‌నగర్, మంచిర్యాలను కార్పొరేషన్లుగా అప్‌గ్రేడ్ చేశారు. దీంతో మొత్తం కార్పొరేషన్ల సంఖ్య 15కు పెరిగింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, సంగారెడ్డి జిల్లా కోహిర్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, నారాయణపేట జిల్లా మద్దూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, ఖమ్మం జిల్లా ఏదులాపురం, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్, చేవెళ్లను మున్సిపాలిటీలుగా మార్చారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల సంఖ్య 153కు పెరిగింది. పరిగి మున్సిపాలిటీలోని 6 గ్రామాలు, నర్సంపేటలోని 7 గ్రామాలు, శంషాబాద్, నార్సింగిలోని ఒక్కో గ్రామాన్ని మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 6 గ్రామాలను మంచిర్యాలలో విలీనం చేశారు.

## ఏసీబీ ఎదుట హాజరుకానున్న ఏస్‌నెక్స్ట్‌జెన్, గ్రీన్‌కో ప్రతినిధులు

మొదటి పేజీ తరువాయి

ఫార్ములా ఈ రేసు నిర్వహణకు సంబంధించిన ఒప్పందాలు ఫార్ములా ఈ-ఆపరేషన్ లిమిటెడ్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేటు లిమిటెడ్, పట్టణాభివృద్ధిశాఖ మధ్య జరిగాయి. ఇందులో సీజన్ 9కి ఏస్‌నెక్ట్స్‌జెన్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థకు మాతృ సంస్థ అయిన గ్రీన్‌కో నుంచి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో కొన్ని లావాదేవీలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ రెండు సంస్థల కార్యాలయాల్లో ఇటీవల సోదాలు నిర్వహించారు. ఆ సందర్భంగా స్వాధీనం చేసుకున్న కొన్ని పత్రాలు, ఇప్పటి వరకు దర్యాప్తులో గుర్తించిన అంశాల ఆధారంగా మరింత సమాచారాన్ని ఈ సంస్థల ప్రతినిధుల నుంచి సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## లడ్డూ కౌంటర్లలో అగ్ని ప్రమాద ఘటనలపై కేంద్రం సీరియస్

మొదటి పేజీ తరువాయి

చరిత్రలో కేంద్రం ఇలా జోక్యం చేసుకోవడం ఇదే మొదటి సారి. క్షేత్రస్థాయి పరిశీలనకు హోం శాఖ అధికారి సంజీవ్‌కుమార్ జిందాల్‌ను ప్రత్యేకంగా నియమించింది. నేడు, రేపు రెండ్రోజులు సంజీవ్ జిందాల్ పర్యటించి వివరాలు సేకరించనున్నారు. టీటీడీ కూడా ఘటనకు సంబంధించి పూర్తి నివేదిక పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వైకుంఠ ఏకాదశికి ముందు తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అనూహ్యంగా భక్తులు తరలిరావడంతో తోపులాట చోటుచేసుకుంది. తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 48 మంది అస్వస్థతకు గురయ్యారు. క్షతగాత్రులను రుయా, స్విమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. గాయపడిన వాళ్లకు టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శనం చేయించారు. కాగా తిరుమలలోని లడ్డూ పంపిణీ కౌంటర్‌లో ఈనెల 13న స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. 47 వ కౌంటర్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. భక్తులు భయంతో బయటకు పరుగులు తీశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# అమెరికాను వణికిస్తున్న చలిగాలులు, కార్చిచ్చు

అమెరికాలోని లాస్ ఎంజెల్స్ లో చెలరేగిన కార్చిచ్చు క్రమంగా తీవ్రమవుతుండా...అక్కడి అత్యయిక పరిస్థితి ప్రకటించాల్సి వచ్చింది. ఇప్పటికే.. వేల ఎకరాలకు అలుముకున్న మంటలు రానురాను మరింత బలంగా మారి.. దట్టమైన అటవినీ కాల్చేస్తున్నాయి. ఇప్పటి వరకు అగ్ని కీలల కారణంగా.. లాస్ ఎంజెల్స్, కాలిఫోర్నియా నగరాల్లో ఏకంగా 10 మంది చనిపోగా, 1 లక్షా 30 వేల మందిని బలవంతంగా అక్కడి నుంచి తరలించాల్సి వచ్చింది. ఈ అగ్నిప్రమాదంలో.. బాలివుడ్ కి చెందిన ఎంతో మంది నటీనటుల ఇళ్లు దగ్ధమవుతున్నాయి. వాటిలో.. పారిస్ హిల్టన్, ఆడమ్ బ్రోడే, బిల్లే క్రిస్టల్ సహా మిగతా వారి ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇప్పటికే.. హాలివుడ్ స్టూడియోస్ ఉన్న కొండ అగ్నిప్రమాదంలో చిక్కుకోగా.. ఆస్కార్ అవార్డుల ప్రకటనను అగ్నిప్రమాద తీవ్రత దృష్ట్యా రెండు రోజుల పాటు వాయిదా వేశారు.అమెరికాలోని విస్తారమైన అడవుల్లో నిత్యం అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. కానీ.. ప్రస్తుతం అక్కడ చలి కాలం నడుస్తుంది. ఓ వైపు అతి శీతల గాలులు అమెరికాను గడగడ వణిస్తున్నాయి. ఈ తరుణంలో.. అగ్ని ప్రమాదం జరగడానికి కారణాలేంటా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా.. అమెరికా చరిత్రలోనే పూర్తి చలికాలంలో ఇలాంటి అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం.. వింతగా ఉంది అంటున్నారు అక్కడి ప్రజలు. అయితే.. దట్టమైన అడవిలో నుంచి వేసిన పవర్ కేబుళ్లు ఈ ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. కానీ.. ఆ విషయాన్ని పూర్తిగా నిర్ధరించేందుకు వీలు లేదంటున్నారు. స్పష్టమైన కారణాలు తెలియాలంటే.. ఇంకా సమయం పడుతుందని అంటున్నారు. 2022, 2023లోని శీతాకాలాల్లో లాస్ ఏంజిల్స్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో పూర్తిగా తడి వాతావరణం ఉంది. కానీ.. ఈ శీతాకాలంలో దక్షిణ కాలిఫోర్నియాలో అనూహ్యంగా పొడి వాతావరణం ఏర్పడింది. దాంతో భారీగా వృక్ష సంపద అంతా ఎండిపోయింది. ప్రస్తుతం.. అగ్ని ప్రమాదం వేగంగా వ్యాప్తి చెందుతున్న మార్గం.. ఇలా పొడిగా మారిన మార్గమే.నాసా ప్రకారం అక్టోబర్ నుంచి దక్షిణ కాలిఫోర్నియాలో చాలా తక్కువ వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. దాంతో ఈ ప్రాంతంలో రికార్డు స్థాయిలో శీతాకాలమైనా పొడి వాతావరణం ఏర్పడినట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో అక్టోబర్ 1 నుంచి 0.03 అంగుళాల (0.08 సెంటీమీటర్లు) వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో.. భూమి తడి వాతావరణాన్ని కోల్పోయిందని, అడవులు సైతం బాగా పొడిగా మారిపోయాయని అంటున్నారు.లాస్ ఏంజెలెస్ లోని ఈశాన్య ప్రాంతంలోని పర్వతాల దగ్గర తొలుత ఈ మంటలు మొదలు కాగా.. క్రమంగా బలమైన గాలులతో మిగతా ప్రాంతాలకు వ్యాప్తిస్తున్నాయని అంటున్నారు. దాంతో పాటూ పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతంలో మరో అగ్గి రాజుకుంది. ఇది తీరం వెంట ఉన్న సెలబ్రిటీల నివాస ప్రాంతం మొత్తాన్ని కమ్మేసింది. ఇప్పటివరకు రెండువేల ఇళ్ళు అగ్నికి ఆహుతి కాగా.. దాదాపు రూ. 5 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందని ఓ అంచనా.ఈ సీజన్‌లో కాలిఫోర్నియాలో శాంటా అనా గాలులు సాధారణంగా ఉంటాయి. కానీ ఈ సంవత్సరం అవి అసాధారణంగా చాలా బలంగా ఉన్నాయంటున్నారు వాతావరణ శాస్త్రవేత్తలు. ఈ కారణంగానే.. పొడి వాతావరణంలో రాజుకున్న కార్చిచ్చు.. బలమైన గాలులు తోడవడంతో మరింత పెద్దవిగా మారిపోయి, వేగంగా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని అంటున్నారు. అక్టోబర్–జనవరి మధ్య గ్రేట్ బేసిన్ ఎడారులలో అధిక పీడనం ఏర్పడుతుంది. ఈ అధిక పీడనం సవ్యదిశలో తిరుగుతూ.. గాలిని పడమర వైపునకు, తీరం వైపునకు తీసుకొస్తుంది. ఈ గాలులు.. సియెర్రా నెవాడా, శాంటా అనా పర్వతాల మీదుగా వీస్తుందంటున్న శాస్త్రవేత్తలు.. అక్కడే ఇవి తేమను కోల్పోయి, వేడెక్కుతాయని అంటున్నారు. పైగా.. పర్వతాల మధ్య నుంచి ప్రవహించడంతో చాలా వేగంగా వీస్తాయని అంటున్నారు. ఇప్పుడు ఈ గాలుల వల్లే.. దక్షిణ కాలిఫోర్నియా మీదుగా వీచే సమయానికి.. గాలి వేగంగా, పొడిగా, వెచ్చగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే.. ఈ గాలులు అగ్ని కీలల్ని మరింత ఉధృతంగా వీచేలా చేస్తున్నాయని అంటున్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇవి మనిషిపై నేరుగా, పరోక్షంగా అనేక ప్రభావాల్ని కలిగిస్తున్నాయి. కాలిఫోర్నియాలో కొన్నేళ్లుగా.. అడవుల్లో మంటలు భారీగా చోటుచేసుకుంటున్నాయి. ప్రతీసారి.. వేల ఎకరాల్లోని వృక్ష సంపద అగ్నికి ఆహుతి అవుతోంది. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్ –2021 ప్రకారం.. గత రెండు దశాబ్దాల్లో సగటు అగ్ని ప్రమాదాల నిష్పత్తి పెరిగింది అంటున్నారు. వీటన్నింటికీ.. కారణం అంతర్జాతీయంగా పెరిగిన ఉష్ణోగ్రతలే అంటున్నారుఓవైపు అగ్ని కీలలు.. అమెరికాలోని సగం ప్రాంతాన్ని చుట్టుముట్టి ఇబ్బంది పెడుతుంటే.. మరోవైపు భారీగా కురుస్తున్న మంచుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో –18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరంగా మారింది. అమెరికా అధికారుల లెక్కల ప్రకారం.. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాలు మంచు తుఫానులో కూరుకుపోయినట్లు తెలుస్తోంది.ఆయా ప్రాంతాల్లోని ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా? 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం పడిందని అంటున్నారు. ప్రస్తుతానికి..యూఎస్ లోని ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు అక్కడి అధికారులు.ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను తీవ్రంగా వణికిస్తోంది. ఈ రాష్ట్రాల్లో అత్యల్పంగా 0 నుంచి ?15 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అమెరికా వాతావరణ శాఖ వెల్లడిస్తోంది. ఈ మొత్తంలో.. అమెరికాలోని చాలా ప్రాంతాలు స్థంభించిపోగా.. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు మూతపడ్డాయి. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు చెబుతున్నారు.

# అర్హుల జాబితా సర్వే పరిశీలించిన ప్రత్యేక అధికారి



వెంకటాపూర్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో రైతు భరోసాలో వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు కొత్త రేషన్ కార్డుల అర్హుల జాబితా సర్వే ప్రక్రియను ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి ఐఎఎస్ పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేసి, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. నర్సాపూర్ లోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ ములుగు, వెంకట పూర్, విజయ భాస్కర్, గిరిబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ వెంకటేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్ల్యూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కోల్డు స్టోరేజ్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మంగపేట, జనవరి 18 (తీన్మార్ న్యూస్): శనివారం ములుగు జిల్లా మంగపేటలోని ఆదివాసి సమ్మక్క– సారలమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కోల్డు స్టోరేజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ' వృత్తి ' స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగపేట బస్ స్టేషన్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణం త్వరితగతులు పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తాసిల్దార్ టి రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ చేరాలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ నియమాలపై కేవీఎస్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

### – జాగ్రత్తలపై సూచనలు చేసిన జిల్లా రవాణా శాఖ అధికారులు




మహబూబాబాద్ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం స్కూల్ విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు



నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జిల్లాస్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్

### జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జ్యోతి

మహబూబాబాద్ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాదు వారి ఆదేశాల మేరకు తేదీ 21 2025 రోజున ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2024 –25 కు సంబంధించిన టోర్నమెంట్ మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో పురుషులు, మహిళలు పాల్గొనవచ్చుని, క్రికెట్, రెజ్లింగ్ మరియు గ్రీకోరోమన్, బెస్ట్ ఫిజిక్, ఖోఖో, యోగ మొదలగు క్రీడాంశాలలో పురుషులు పాల్గొనుటకు పోటీలు ను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 23, 24 వ తేదీలలో హైదరాబాద్లోని జింఖానా గ్రౌండ్స్ నందు నిర్వహించు రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని మరిన్నివివరాలకు 9440630681 సెల్ నెంబర్లో సంప్రదించగలరని అన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏటూరునాగారం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని, లేబర్ రూములను, రోగుల ట్రీట్మెంట్ వార్డులను, గైనిక్ వార్డులను మరియు ఓ. పి రిజిస్టర్ను పరిశీలించినారు. రోగుల వార్డును పర్యవేక్షించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి, రోగుల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ సురేష్ సూచించారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్




వరంగల్ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న (సోమవారం) ప్రజావాణి రద్దు

### – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకి సంబందించి (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) జరుగుతున్న సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున సోమవారం (ఈ నెల 20న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి 20వ తేదిన సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



హనుమకొండ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో హనుమకొండ హంటర్ రోడ్డు న్యూశాయంపేటలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలిస్తూ ఇంటింటి సర్వే సాగుతుండగా సర్వే తీరును గురించి అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివరాల సేకరణలో భాగంగా సర్వే గురించిన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం గూడూరు మండలం నక్కబండ, దామరవంచ గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్యలు వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా ఆర్టీఐ సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు





హనుమకొండ, జనవరి 18 (తీన్మార్ న్యూస్): హనుమకొండలో గల సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో శనివారం రోజున సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహాకులు మహమ్మద్ చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ పాల్గొన్నారు.

# సర్వే పూర్తి చేయుటకు రెండు రోజులు మాత్రమే

### – సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): సర్వే పూర్తి చేయుటకు రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వేపై శనివారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో తప్పులు లేకుండా భాద్యతగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాన్నారు. క్షేత్ర స్థాయి విచారణలో సమగ్రమైన ఖకచ్చితమైన సరైన డేటాను సేకరించాలని అన్నారు. టీములు ప్రజలతో నేరుగా మమేకమై సమగ్ర సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న, సన్న కారు రైతులకు వ్యవసాయ యోగ్యమైన భూములకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు లబ్ధి చెకూర్చేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయని తెలిపారు. వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే 20 వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉన్నదని, వేగం పెంచాలని సూచించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాల్సిన భాద్యత మనపై ఉందని జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మండల ప్రత్యేక అధికారులు సర్వే పై మరింత ఫోకస్ చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పథకాలు ప్రతి గడప చేర్చాలి

### – ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి
### – స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీతో పాటు 14 ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ విజయం సాధించాలి
### – మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



మంగపేట, జనవరి 18 (తీన్మార్ న్యూస్): శనివారం రోజునా మంగపేట మండల మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మల్లూరు నుండి కమలాపురం గ్రామలలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ ఒక్కో ఎంపీటీసీ టీసీ పరిధి లోని ఒక్కో క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం మహిళలకు రాష్ట్ర నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువతకు విద్య వికాసం పథకం అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదు మన ప్రజాప్రభుత్వం లో అర్హులు అయినా ప్రతి ఒక్క కుటుంబం కు రేషన్ కార్డును మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయనున్నాం అదేవిధంగా సన్న వడ్ల కు 500 రూపాయలు బోనస్ ను అందిస్తున్నాం ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి ప్రతి ఊరు, వాడ వాడ గడప గడప కు తీసుకెళ్లి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలి అదేవిధంగా ములుగు జిల్లాలో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లిను నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారంను రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ఏటూరునాగారం బస్సు డిపో ను ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రెస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్







### గుడుంబా అమ్ముతున్న ముగ్గురి అరెస్ట్

పరకాల, జనవరి 18 (తీన్మార్ న్యూస్): గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం నీరుకుల్ల, పెంచికల్ పేట, కటాక్షపూర్, శాయంపేట మండలం నేరేడుపల్లి లలో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న నీరుకుల్ల కు చెందిన ఓదెల పద్మ,వంగేటి రాజలింగం నేరేడుపల్లికి చెందిన కడెం రాజయ్యలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (16) లీటర్ల గుడుంబా,180 ఎంఎల్ పరిమాణం (15) మద్యం బాటిళ్ళు, (12) బీర్ల ను కూడా స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఎక్సయిజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డీసీ అంజనరావు, ఈఎస్ అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతున్నది. ఎవరైనా గుడుంబా తయారు చేసినా అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ దాడులలో ఎస్ఐ జ్యోతి, సిబ్బంది రవీందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారని పి. తాతాజీ, ఎక్సయిజ్ సీఐ పరకాల తెలియజేశారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రివ్యూ తీసుకోవడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మితో పాటు సంబంధిత శాఖ అధికారి, డి ఈ ఓ మరియు ఎంఈఓ లతో సమీక్ష నిర్వహించడమైనది. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి అయి ఎంబిల తో పాటు పనులలో పూర్తయిన పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసి ఫోటోతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. జిల్లాలో మొత్తం మంజూరైన పనులు 1208 కు గాను 199 పనులు పెండింగ్ లో ఉన్నాయని, మిగతా పనులు పూర్తి అయ్యాయని, పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తిచేసి ఎంబీలతో పాటు పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసిన ఫోటోలతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి డిఇఓ జగదీశ్వర్, ఇ ఇ పి ఆర్ ఇజ్జగిరి, అమ్మ ఆదర్శ పాఠశాలల ప్లానింగ్ కో–ఆర్డినేటర్ విజయ్ కుమార్, సంబంధిత మండలాల ఎంఈఓ లు ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పైప్పులైన్ లీకులతో కలుషితమవుతున్న తాగునీరు

### – గుక్కెడు స్వచ్ఛమైన తాగునీటి కోసం ఇబ్బందులు
### – మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు



దేవరకద్ర ప్రతినిధి,జనవరి18(తీన్మార్ న్యూస్): పైపు లైన్ లీకులతో స్వచ్ఛమైన తాగునీటి కోసం స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో తాగునీరు కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామని అంటున్నారు. రోజువారి అవసరాలకు నీటిని ఉపయోగించడంతో వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు గుక్కెడు స్వచ్ఛమైన తాగునీటి కోసం తహతహలాడుతున్నారు.రెండు నెలలుగా వాటర్ లీకేజీ అవుతుందని అధికారులకు సమాచారమిచ్చినా నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పైన సర్వత్రా విమర్శలు తలేత్తుతున్నాయి. నీటి లీకేజీపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తాగునీరు సప్లై చేసే మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజీతో తాగునీరంతా వృథాగా పోతుంది. సంబంధిత అధికారులు పైప్ లీకేజీలను మరమ్మతులు చేయడంలో విఫలమవుతున్నారు. కలుషితమైన నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని తాగిన ప్రజలకు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని కోరుతున్నారు. లీకుల జరిగిన ప్రాంతంలో బురద నీటిలో పందులు, కుక్కలు సంచరిస్తున్నాయి. దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బురద నీరు పైపుల గుండా నీరు సప్లై లేని సమయంలో అదే నీరు వెళ్లడంతో వాటిని ఇంటింటికి నల్లా నీరు ద్వారా స్థానికులు త్రాగు నీరు గా వాడటంతో అనేక మంది స్థానికులు రోగాల బారిన పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పైప్ లైన్ లీక్ సరిచేసి పరిశుద్ధమైన జలాలను అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# బస్ స్టాండ్, బస్ డిపో నిర్మాణ సహకారానికి మంత్రి సీతక్క ధన్యవాదాలు

### – త్వరలోనే అందుబాటులోకి ఆర్టీసీ సేవలు తీసుకువస్తాం



ములుగు, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ములుగు బస్ స్టాండ్, ఏటూరు నాగారం బస్ డిపో, మంగపేట బస్ స్టాండ్ నిర్మాణానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బట్టి విక్రమార్కకి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులకు మోక్షం కలిగిందని ఏటూరు నాగారం బస్ డిపో కు 6.28 కోట్లు ములుగు బస్ స్టాండ్ నిర్మాణానికి 5.11 కోట్లు మంగపేట బస్ స్టాండ్ నిర్మాణానికి 51 లక్షలు కేటాయింపు జరిగిందని మా యొక్క ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్కకి మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌కి సహకరించిన ఇంచార్జీ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ త్వరలోనే పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి ఆర్టీసీ సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం అని మంత్రి సీతక్క అన్నారు.

# సంక్షేమ పథకాల సర్వే పూర్తి చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అందించిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను రేపు సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లాలోని డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు తో జిల్లా అధికారులు కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను రేపు సాయంత్రం లోగా పూర్తిచేసుకుని గ్రామ సభల నిర్వహణకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులు కింద మహిళలను నమోదు చేయాలని, కుటుంబంలో మహిళల యొక్క బ్యాంక్ అకౌంట్ ను నమోదు చేయాలని సూచించారు. రేషన్ కార్డ్ లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని పరిశీలించి వాటిని కూడా గ్రామసభల్లో పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా జాబితాలో లేనటువంటి అర్హులను గుర్తించి వారి యొక్క దరఖాస్తులను కూడా స్వీకరించి నిర్దేశిత ఫారంలో పొందుపరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక ను తప్పకుండా పూర్తి చేయాలని, పేదలలో నిరుపేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

# జిల్లాలో రూ.11 లక్షల గంజాయి పట్టివేత

### - ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.. కారు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఒరిస్సా నుంచి ఉత్తరప్రదేశ్ బాండా జిల్లాకు కారులో అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి 31.06 కేజీల గంజాయిని శనివారం భద్రాచలం సమీపంలో ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్నోవా కార్లో భాండా జిల్లాకు చెందిన అంజనీ కుమార్ సంజీవ్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయి తీసుకుంద్రు ఉన్నారని సమాచారం అందుకున్న ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు భద్రాచలం చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మధ్యప్రదేశ్ కు చెందినటువంటి కారణం నిలిపి తనిఖీలు చేయక అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయితోపాటు మూడు లక్షల విలువ చేసే కారు రెండు సెల్ ఫోన్లు కలిపి మొత్తంగా రూ.11 లక్షల విలువ కలిగిన గంజాయి కార్లను స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం కానిస్టేబుల్ సుధీర్ వెంకటేశ్వర్లు హరీష్ విజయ్ ఆనంద్ హనుమంతు ఉపేందర్లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కానీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, గణేష్ అభినందించారు.

# ఈ నెల 20 లోగా విచారణ పూర్తి చేయాలని



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి శివారు, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాబితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డు మంజూరు లో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడానికి గాను 10796 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన మరియు కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



జనగామ జిల్లా, జనవరి 18 (తీన్మార్ న్యూస్): శనివారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలో జరుగుతోన్న కొత్త ఆహార భద్రత కార్డుల(రేషన్ కార్డులు) సర్వే తీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కుటుంబాల ఆదాయం, ఆస్తులు, పొలాల వంటి తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హులకు పకడ్బందీగా పథకాలను అమలు చేయాలని, నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని ఖిలాషాపూర్ లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అశ్వరావుపల్లి గ్రామ పంచాయతీలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద గుర్తించిన పనుల పురోగతిలో భాగంగా మిగిలిన పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ఇంకా ఏమైనా మరమ్మతుల పనులు ఉంటే ఆయా పనులను వెంటనే గుర్తించి, ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, డీఎస్సీడీఓ విక్రమ్, మండల ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### - పారదర్శకంగా గ్రామసభల్లో లబ్దిదారుల జాబితాలు
### - త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
### : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎంఆర్వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా ఈ రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉన్న ఇంజినీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు తదితర అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి సీఎస్కు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామనీ, ఇందుకోసం వీఆర్వో, వీఆర్ఏ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన విధి విధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో వారి ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలు తిప్పికొట్టాలి

### - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్
### - పార్టీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ




పాలకుర్తి రూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతో, హిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తోందని, వాటిని తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం గోడపత్రికలను స్థానిక నాయకులతో కలిసి అబ్బాస్ ఆవిష్కరించారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఐలమ్మ స్మారక భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోడీ సర్కార్.. నూతన ఆర్థిక, నయా, ఉదారవాద విధానాలను విస్తృతంగా అమలుచేస్తున్నదని అన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ, అదానీలకు తొత్తుగా మారిందని తెలిపారు. ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు బతకలేని దుర్భర స్థితిలోకి నెట్టివేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని ఆరోపించారు. తెలంగాణలో ప్రజల మధ్య మత విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని తెలిపారు. ఆర్థిక విధానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తేడా లేదని అన్నారు. ఈనెల 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై మతపరమైన నిర్మాణాలు తొలగించాలి

### - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



ముషీరాబాద్: ప్రధాన రహదారులపై ఆటంకంగా ఉన్న మతపరమైన నిర్మాణాలను తొలగించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్కే), తెలంగాణ సిటిజన్స్ రైట్స్ అసోసియేషన్ సంయుక్తంగా హైదరాబాద్ బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్కే హాల్లో 'రోడ్లపై మతపరమైన నిర్మాణాలు వద్దు.. విశాలమైన రోడ్డు - ప్రగతికి ముద్దు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీఎస్కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హైదరాబాద్లో గుడి, మసీదు, చర్చిలు 533 రోడ్లకు ఆటంకంగా ఉన్నాయని తెలిపారు. వీటిని తొలగించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే.. జీహెచ్ఎంసీ 26 మాత్రమే తొలగించిందని చెప్పారు. 114 శ్మశాన వాటికలు, 357 రోడ్లు ఆక్రమణకు గురయ్యాయన్నారు. మతపరమైన నిర్మాణాలపై కమిటీ వేసి విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని 2012లో హైకోర్టు ఆదేశించినా జీహెచ్ఎంసీ నుంచి స్పందన లేదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల మూలంగానే ఉదాసీనత కొనసాగుతోందని తెలిపారు. రోడ్లపై మతపరమైన నిర్మాణాలు ఉండటంతో ట్రాఫిక్ జామ్ అవుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని తొలగించాలన్నారు. మతపరమైన నిర్మాణాలే కాకుండా రోడ్లను ఆనుకొని ఇబ్బందికరంగా ఉన్న కట్టడాలను కూడా తొలగించాలని, తద్వారా ప్రయాణం సాఫీగా సాగుతుందన్నారు. అందుకు వెంటనే చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని కోరారు.

సిటిజన్స్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరిష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీఎస్కే గౌరవ అధ్యక్షులు జి.రాములు, కుల నిర్మూలన సంఘం అధ్యక్షులు వహిద్, నాయకులు గంజి ఈశ్వర్ లింగం, వై.సౌమ్య, జి.యాదగిరిరావు, తుమ్మ భాస్కర్, శ్రీమన్నా నారాయణ, ఐద్వా నాయకులు అరుణ శారదాదేవి, మహేష్ దుర్గే పాల్గొన్నారు.

# విపత్తును ఎదుర్కోవడంలో ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్: ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వాలంటీర్లుగా ఆపదమిత్ర సేవ అందించేందుకు ముందుకు వచ్చిన వారికి 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం కలెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కొనేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీ రాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్ని ప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని,ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రకు కలెక్టర్ హెల్మెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు

# మాతా శిశు ఆస్పత్రిపై నిర్లక్ష్యం ఎందుకో చెప్పాలే

**-ఓట్లు వేసి మంత్రిగా చేసిన మంథని ప్రజల కష్టాలు తీర్చరా**

**-రెండు నెలలుగా డాక్టర్‌ను నియమించలేని దుస్థితి సర్కారుది**

**-మెరుగైన వైద్యసేవలందించిన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌ది**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని: ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే గొప్ప ఆలోచనతో ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆయా వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారని, సిబ్బంది ఎంతమంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెండు మాసాలుగా గైనకాలిజిస్ట్ వైద్యుల నియామకం జరుగలేదని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ముఖ్యమంత్రితో కలిసి తిరుగుతున్న మంథని ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గంలోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి ఒక పెద్ద పదవి వస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారని, తమకు ఎంతోమేలు జరుగుతుందని ఆశిస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. మంథని ప్రజల ఓట్లతో గెలిచి మంత్రిగా అయిన మంథని ఎమ్మెల్యే మంథని ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని, రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రి హోదాలో ఉండి ఈ ప్రాంత ప్రజలను పురోగతిలోకి తీసుకెళ్లాల్సి ఉండగా అందుకు బిన్నంగా తిరోగమనంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. రెండు నెలలుగా వైద్యుడిని నియమించకపోవడం ఎవరి తప్పో ఆలోచన చేయాలన్నారు. తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని, మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథనిలో మాతా శిశు ఆస్పత్రిని మంజూరీ చేయించి నిర్మించామని, అటుతర్వాత వైద్యులను నియమించి ఈ ప్రాంత ఆడబిడ్డలకు కాన్పులు చేయించా మని అన్నారు. సామాజిక వైద్యశాలలో ఆడబిడ్డలు కాన్పులై వేసవి కాలంలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటూ తన ఆడబిడ్డల్లా బావించి ఏసీలు పెట్టించామని, అలాగే మాతా శిశు ఆస్పత్రిలో కూలర్లు అందించామని ఆయన గుర్తు చేశారు. ఈనాడు మంథని ఎమ్మెల్యే మంత్రిఅయ్యారని ఆస్పత్రికి మంచి రోజులు వచ్చాయని, మరిన్ని సౌకర్యాలు మెరుగు పడుతాయని భావిస్తే అందుకు బిన్నంగా ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆయనవాపోయారు. ఒక వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఎంతో మంది ఆస్పత్రికి వైద్యంకోసం వచ్చి డాక్టర్ లేక గోదావరిఖరి, కరీంనగర్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంథనికి 30కిలో మీటర్ల దూరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉందని, అయినా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. తరచూ ఈ ప్రాంతంలో పర్యటించే కలెక్టర్ మాతాశిశు ఆస్పత్రిలో వైద్యుల నియామకం ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అరెపల్లి కుమార్, కాయితి సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తగరం శంకర్ లాల్, మంథని లక్ష్మణ్, గొబ్బూరి వంశీ, ఇర్ఫాన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు అవసరం

**- ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూస్తోన్న పాలకులు**

**- మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాల రూపకల్పన : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

**- పార్టీ జెండాను ఆవిష్కరించిన జ్యోతి**




మెదక్: రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావాల్సిన అవసరముందని, ఆ దిశగా సంగారెడ్డిలో జరగబోయే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాలను రూపొందించ న్నన్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జ్యోతితో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ పదేండ్లు, రాష్ట్రంలో బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లు, కాంగ్రెస్ 13 నెలల పాలనలో.. ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూశాయని అన్నారు. ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు దోహదపడే ఏ ఒక్క మంచి నిర్ణయం, పథకాలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటీ 30 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రధాని మోడీ రోజుకు రూ.178 వేతనం సరిపోతుందంటూ జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎలాంటి ఆర్థిక భారం పడకపోయినా కార్పొరేట్లు, పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి ఇష్టపడట్లేద న్నారు. ఇందిరమ్మ ఇండ్లు అంటూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్లంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయడం తప్ప ఏ ఒక్క పేదకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు.రాష్ట్రంలో వివిధ శాఖల్లో 3 లక్షల వరకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, జాబ్ క్యాలెండర్ మొక్కుబడిగా తప్ప చిత్తశుద్ధితో లేదన్నారు.ఈ- ఫార్ములా కారు కేసును విచారించి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ కేసు చుట్టే రాజకీయాలను తిప్పడం వల్ల ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారని అన్నారు. లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్‌ను ఓడించామని, ఢిల్లీలోనూ కేజ్రీవాల్‌ను ఓడిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ అవినీతిపై మాట కూడా మాట్లాడకపోవడం దేన్ని సూచిస్తుందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో జెండాను రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి ఆవిష్కరించారు.

# అమెరికాలో తెలుగు యువకుడికి 8 ఏళ్ల జైలు

హైదరాబాద్: అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ పై దాడికి యత్నించిన కేసులో భారత సంతతి యువకుడు కందుల సాయి వర్షిత్‌కు 8 ఏళ్ల జైలుశిక్ష విధించారు.2023లో తెలుగు సంతతి యువకుడు సాయి వర్షిత్ ట్రక్కుతో వైట్ హౌస్‌పై దాడికి యత్నించాడని తెలిసిందే. దాడి కేసులో పోలీసులు గతంలోనే సాయి వర్షిత్‌ను అరెస్ట్ చేశారు. తాజాగా కేసు మరోసారి విచారణకు రాగా, నిందితుడు సాయి వర్షిత్‌కు 8 ఏళ్ల జైలు శిక్ష పడింది. నాజీ భావజాలంతో వెళ్లిన నిందితుడు జో బైడెన్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నించాడని జడ్జి జస్టిస్ డాబ్నీ ఫ్రెడ్రిచ్ వెల్లడించారు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలగొట్టాలనే ఉద్దేశంతో భారత సంతతికి చెందిన యువకుడు సాయివర్షిత్ వైట్ హౌస్ పై దాడికి యత్నించాడు. అవకాశం దొరికతే అధ్యక్షుడిని కూడా హత్య చేయాలన్న ఆలోచనతో అతడు ట్రక్కుతో అధ్యక్ష భవనం వైపు దూసుకొచ్చాడు. అన్ని విషయాలను పరిశీలించిన అనంతరం జడ్జి సాయివర్షిత్‌కు ఎనిమిదేళ్ల జైలుశిక్ష విధించాడు. దాడి సమయంలో ట్రక్కుతో అతడు ఢీకొట్టి కూల్చేసిన నిర్మాణాలకు భారత కరెన్సీలో దాదాపు రూ.3,74,000 మేర నష్టం వాటిల్లినట్లు తీర్పు సందర్భంగా న్యాయమూర్తి చెప్పారు. సాయి వర్షిత్ కందుల 2023 మే 22 మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి వాషింగ్టన్ డీసీకి వచ్చాడు. ముందుగానే దాడి చేయడానికి ప్లాన్ చేసుకున్న సాయి వర్షిత్ ఓ ట్రక్కును అద్దెకు తీసుకొని రాత్రి తొమ్మిదన్నర గంటలకు వైట్ హౌస్ వైపు వాహనాన్ని నడిపాడు. సెక్యూరిటీ కోసం ఏర్పాటుచేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొడుతూ ట్రక్కుతో దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ట్రక్కు దిగిన అతడు నాజీ జెండాతో నినాదాలు చేయడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైనసెక్యూరిటీ నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు.

# బ్యాంక్ సిబ్బంది అంతర్గత, ఏటీఎం ల భద్రతపై అప్రమత్తంగా వుండాలి

హుస్నాబాద్: బ్యాంక్ మేనేజర్లు తో అంతర్గత భద్రత, ఏటీఎంలో భద్రత సీసీ కెమెరాల పనితీరు పై హుస్నాబాద్ ఏసీపి వాసాల సతీష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి బ్యాంకు మరియు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనబడినప్పుడు వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని అయన సూచించారు. బ్యాంకులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకులలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అలారం సిస్టం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. బ్యాంకులో తప్పకుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం, డబ్బులు, కాపాడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. బ్యాంకులో ఉన్న కిటికీలు, డోర్స్, స్ట్రాంగ్ రూమ్, 15 రోజులకు ఒకసారి వాటి యొక్క పనితీరు గురించి తనిఖీ చెయ్యాలని సూచించారు. బ్యాంకులలో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పగలు రాత్రి విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది తనిఖీలు చేస్తారని చెప్పారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్ మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడతాయని సూచించారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఎస్సైల సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుండి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుంచి వివిధ బ్రాంచీలకు క్యాష్ తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో బ్యాంకులపై జరుగుతున్న సంఘటనపై బ్యాంకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి సైబర్ పోలీస్ పోర్టల్ ఏ విధంగా పనిచేస్తుంది డబ్బులు ఏవిధంగా ఫ్రిజ్ అవుతున్నాయి ఏ బ్యాంకు నుండి ఏ బ్యాంకు ట్రాన్సాక్షన్ అవుతున్నాయో ఎలా అమౌంట్ ఫ్రీజ్ అవుతుందో తదితర విషయాల గురించి బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. తెలుగులో మాట్లాడి సైబర్ నేరాలు చేయుచున్నారని వారి పట్ల కూడా బ్యాంక్ అధికారులు, మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి సైబర్ నేరాలు జరిగిన బాధితులకు డబ్బులు రిటన్ వచ్చే విధంగా కోఆర్డినేషన్తో విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్ ఓల్డ్ అయిన, ఫ్రిజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్ గురించి బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో వివిధ బ్యాంకుల మేనేజర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది పంచాయితీ కార్యదర్శులకు సర్వీస్ బ్రేక్

నల్గొండ: నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ ను బ్రేక్ చేశారు. నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.నల్గొండ జిల్లా పరిధిలో పని చేస్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకావటం లేదు. ఇదే విషయం కలెక్టర్ దృష్టికి చేరింది. రంగంలోకి దిగిన కలెక్టర్ విచారణ చేపట్టారు. అయితే 100 మంది పంచాతీయ కార్యదర్శులు? విధులకు హాజరుకావటం లేదని గుర్తించారు. వీరంతా కూడా గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మాసం వరకు కూడా ఆఫీసులకు రానట్లుగా తేలింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే వీరంతా కూడా దుమ్మా కొట్టనట్లు విచారణలో గుర్తించారు. దీంతో కఠిన చర్యలకు సిద్ధమైన జిల్లా కలెక్టర్? సంబంధిత కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారు. సర్వీస్ బ్రేక్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పని చేస్తున్న చోటు కాకుండా మరో చోటకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.నిజానికి ఇన్ని రోజులపాటు సమాచారం లేకుండా విధులకు దుమ్మా కొట్టే సిబ్బందిని సస్పెండ్ చేయాల్సి ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. కేవలం సర్వీస్ బ్రేక్ వరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారని? అంతేకాకుండా వారందర్నీ తిరిగి విధుల్లోకి తీసుకున్నారని వెల్లడించాయి.మరోవైపు కలెక్టర్ ఉత్తర్వులతో ఆయా పంచాయతీ కార్యదర్శులు కంగు తిన్నారు. సర్వీస్ బ్రేక్ ఆదేశాలతో భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అనే ఆందోళన చెందుతున్నారు.

**ఇటీవలే ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ:**

ఇక ఇటీవల జిల్లాలోని గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిలాల్‌తో పాటు విధుల్లో ఉండాల్సిన ఎనిమిది మంది ఉద్యోగులు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.ఒప్పంద ఉద్యోగులైన ఫార్మాసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్లు శ్రీనివాస్, అరుణ జ్యోతి, ఎల్లమ్మలను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరు ప్రభుత్వ సిబ్బంది అయిన ఫార్మాసిస్టు భాగ్యమ్మ, అటెండర్ లక్ష్మీనారాయణలను సస్పెండ్ చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.

# ఇద్దరు డ్రగ్ పెడ్లర్లు అరెస్టు

రాచకొండ: రాచకొండ కమిషనరేట్ లో సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడారు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాం. ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేసాం. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు. నిందితులు రాజస్థాన్ కు చెందిన మహేష్, మహిపాల్ - హైదరాబాద్ లో అధిక ధరలకు హెరాయిన్ విక్రయిస్తున్నారు. ఈ కేసు విషయంలో సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ నిందితులు రాజస్థాన్ కి చెందినవారైనా నేరేడ్మెట్ పరిధిలో స్థిరపడ్డారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో డిఫరెంట్ మెథడ్స్ వాడుతున్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారు. గ్యాస్ రిపేర్ కి సంబంధించిన పరికరాలలో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్ లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. అనుమానం రాకుండా ఇలాంటి టెక్నిక్స్ వాడుతున్నారని అన్నారు. వోల, ఊబర్, ర్యాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారు . 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారు. రాజస్థాన్ కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశాం. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే... ప్రజల సహకారం కూడా కావాలి. డ్రగ్స్ సమాచారం ఉంటే మాకు తెలియజేయండి. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి మా కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా పని చేస్తున్నారని అన్నారు.

# మణుగూరులో గంజాయి దందా...

**- కొమ్ముగూడెం,కొత్త కొండాపురంలో జోరుగా విక్రయాలు**

**- ప్రాణాలు కోల్పోతున్న యువత..**

**- భయోందాలను లో తల్లిదండ్రులు...**



భద్రాద్రి: మణుగూరు మున్సిపాలిటీ ,మండలంలో గంజాయి, డ్రగ్స్ దందా జోరుగా సాగుతున్నది మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మండలంలో మారుమూల పల్లెలో కూడా గంజాయి ,డ్రగ్స్ క్రయ విక్రయాలు జరుగుతున్నాయి మారుమూల పల్లెల్లో కూడా గంజాయి సరఫరా చేయబడుతుంది ప్రధానంగా గోదావరి పరిహార ప్రాంత గ్రామాలలో అమాయకులైన యువకులు బలవుతున్నారు రెండు రోజుల క్రితం కొమరం దిలీప్(18) అనారోగ్యంతో మరణించాడు మొదట డ్రగ్స్ తీసుకున్న కొంతకాలానికి మెదడులో నరాలు దెబ్బతిన్నాయని దాని కారణంగా పిట్స్ కూడా వచ్చాయని తల్లిదండ్రులు తెలిపారు అనంతరం సీరియస్ కావడంతో భద్రాచలం ప్రభుత్వ డాక్టర్ల సలహా మేరకు తరలించారు మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు వైద్యం పొందుతూ దిలీప్ కుమార్ మరణించాడు అతనికి ఊపిరితిత్తులు ఇతర అవయవాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని డాక్టర్లు తెలిపారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు గత కొంతకాలంగా తరచూ మత్తులో ఉండేవాడని ఇంట్లో ఎవరైనా మందలించిన విచిత్రంగా ప్రవర్తించేవాడని తండ్రి శ్రీను తెలిపాడు ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించగా కొమ్ముగూడెం,కొత్త కొండాపురం గ్రామాలలో, మణుగూరు లోని ఇతర ప్రాంతాలలో బెల్ట్ షాపుల పేరుతో గంజాయి, ఇతర డ్రగ్స్ విపరీతంగా విక్రయం చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు పక్కనే ఉన్న శివాలయంలో రాత్రి బస చేసే కొందరు స్వాములు విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా గోదావరి ఆవలి వడ్డున ఉన్న చతిస్గడ్ మరి ఇతర ప్రాంతాల నుంచి నిత్యం సరకు సరఫరా కొనసాగుతుందని కొందరు యువకులు పేర్కొన్నారు కొందరు వికలాంగులు ట్రై మోటార్స్ సైకిల్ వాహనాల ద్వారా బెల్ట్ షాపులకు కొన్ని షాపుల పేరుతో నడిపే వారికి చేరవేస్తున్నా రని సమాచారం , డ్రగ్స్ , గంజాయి వ్యాపారంగా జోరుగా సాగుతుం దని ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని , యువత యువకు లు మత్తుమందుకు అలవాటు పడుతున్నారని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు గత రెండు సంవత్సరాల క్రితం ఆనాటి పోలీసులు రెండు గ్రామాల యువకులను సమావేశపరిచి మత్తుమందుకు అలవాటు పడకూడదని చెడు అలవాట్లో దూరంగా ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చినప్ప టికీ కొందరు కొంతకాలం తర్వాత గంజాయి డ్రగ్స్ దందా నిర్వహించే వారు యువతను ప్రోత్సహిస్తూ యువతను బలి చేస్తున్నారని ఆరోపణ లు ఉన్నాయి గతంలో మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో మత్తుమందు కారణంగానే తీవ్ర ఘర్షణ జరిగి ఆస్తి నష్టం ప్రాణ నష్టాలు జరిగాయి శివలింగాపురం, పివి కాలనీ వరకు ఈ గంజాయి ఇక్కడ కొనసాగు తూనే ఉన్నాయని ఎప్పటినుండో ఆరోపణలు ఉన్నాయి పోలీసులు రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సరైన నిఘా లేకపోవడం కారణంగానే ఇలా జరుగుతుందని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

# కొత్తగూడెనికి ఎయిర్ పోర్టు

ఖమ్మం: తెలంగాణలో రానున్న రోజుల్లో మరిన్ని విమానాశ్రయాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు.. ఇప్పటికే హైదరాబాద్ మినహా ముఖ్యమైన నగరాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా.. కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు సంబంధించిన కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం నుంచి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం సభ్యులు కొత్తగూడెంలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది.కొన్ని రోజుల క్రితమే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ లో నిర్మించాలని భావిస్తున్న మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ, ప్రాజెక్టు వివరాలు, నిర్మాణాలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరంగా ఉన్న వరంగల్ కు విమాన సర్వీసుల్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తాజాగా.. భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం వేగంగా సన్నాహాలు జరుగుతున్నాయిరాష్ట్ర ప్రభుత్వ కోరడంతో.. గతంలో కొత్తగూడెం ప్రాంతంలో పర్యటించిన కోసం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) అధికారులు అక్కడ ఎయిర్ పోర్ట్ నిర్మించాలని భావిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. ఫీజిబిలిటీ సర్వే సానుకూలంగా రాకపోవడంతో విమానాశ్రయ ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగలేదు. ఫీజిబిలిటీ సర్వేలో వివిధ అంశాలను నిపుణులు పరిశీలిస్తుంటారు. ఎయిర్ పోర్టు నిర్మిస్తున్న ప్రాంతం.. దగ్గర్లోని ఎయిర్ పోర్టుల నుంచి రాకపోకల సాధ్యాసాధ్యాలు, విమానాశ్రయ నిర్మాణానికి అయ్యే ఖర్చు, వినియోగించాల్సిన సాంకేతికతలు, ఇతర ఆర్థికపరమైన అంశాలను పరిగణలోకి తీసుకుని విశ్లేషిస్తుంటారు. ఈ పరీక్షల్లో సానుకూల ఫలితాలు రాకుంటే.. ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగదు. కొత్తగూడెం ప్రాంతంలో ఎయిర్ పోర్టు రావడం వల్ల ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. అక్కడ ఎయిర్ పోర్టు నిర్మించాలని గట్టిగా పట్టుబడుతోంది. ఈ నేపత్యంలోనే.. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిశారు. కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను మరోసారి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. అధికారులను ఆదేశించడంతో, అక్కడ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై ఏఏఐ దృష్టి సారించింది.ఏఏఐ నుంచి నిపుణులు వచ్చి సంబంధిత ప్రాంతంలో ఫీజిబిలిటీ పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయాల్సిందిగా.. రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. వెనువెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర సంస్థ కోరిన రూ. 37.87 లక్షలను విడుదల చేసింది. దీంతో..ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ఈ నెల 20న కొత్తగూడెంలో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎయిర్ పోర్టు నిర్మించాలని భావిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఈ మేరకు.. తాజాగా తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం అందింది. ఈ బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించి విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ పరీక్ష, సాయిల్ టెస్టింగ్‌తో పాటు ఇతర సాధ్యాసాధ్యాలను పరిశీలించి, నివేదిక రూపొందించనుంది.కేంద్ర ప్రభుత్వ అధికారులు, నిపుణుల పర్యటన నేపథ్యంలో.. కొత్తగూడెం, చుంచుపల్లి, సుజాతనగర్ తదితర ప్రాంతాల్లోని 950 ఎకరాల భూములను అధికారులు గుర్తించారు. ఈ భూముల్లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి అనుకూలంగా ఫీజిబిలిటీ టెస్ట్ ఫలితాలు వస్తే.. భూసేకరణ చేసి విమానాశ్రయ నిర్మాణాన్ని సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు.

# అమ్మకానికి హౌసింగ్ బోర్డు స్థలాలు,,,

హైదరాబాద్: హైదరాబాద్‌లో స్థలం కొనాలనుకుంటున్నవారికి అధికారులు మంచి అవకాశం కల్పించారు. నగరంలోని హౌసింగ్ బోర్డు స్థలాలను అమ్మాలని నిర్ణయించారు. అయితే.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్కడక్కడా కొన్ని ఏళ్లుగా మిగిలిపోయిన హౌసింగ్ బోర్డు స్థలాలను బహిరంగ వేలం ద్వారా అమ్మేయాలని అధికారులు నిర్ణయించారు. 3 డివిజన్ల పరిధిలోని 73 ప్లాట్లను అమ్మకానికి పెట్టారు. అన్నీ కలిపి 4,880.98 చదరపు గజాల స్థలం ఇప్పుడు అమ్మకానికి ఉంది. ఇందులో.. 3,040.18 చదరపు గజాల ప్లాట్లు 24, 566.09 చదరపు గజాల ప్లాట్లు 07, 1,274.71 చదరపు గజాలవి 42 ప్లాట్లు ఉన్నాయి. ఇందులో అతి తక్కువగా 6.11 చదరపు గజాలు అయితే.. అత్యధికం 290 చదరపు గజాల స్థలాలు అందుబాటులో ఉన్నాయి. అయితే.. ఇవన్నీ కూకట్పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని 4 ఫేజుల్లోనే ఉండటం గమనార్హం.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని ప్లాట్లకు అక్కడి మార్కెట్ ధరను బట్టి.. గజం రూ. 1.25 లక్షలు, గచ్చిబౌలిలో గజం రూ. 1.50 లక్షలు, రావిర్యాలలో రూ. 75 వేల చొప్పున ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, రావిర్యాల దగ్గర తెలంగాణ హౌసింగ్ బోర్డు కాలనీలోని ఇళ్ల మధ్య ఉన్న 42 ప్లాట్లకు వేలం నిర్వహిస్తున్నట్టు బోర్డు ఓ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 5న రావిర్యాల తెలంగాణ హౌసింగ్ బోర్డు కాలనీలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు తెలిపింది. అయితే వేలంలో పాల్గొనేవారు రూ. లక్ష, రెండు లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ)లను వేలం ప్రారంభమవడానికి 30 నిమిషాల ముందు డిపాజిట్ చేయాలని పేర్కొంది. ఈ హౌసింగ్ బోర్డు స్థలాలు గతంలోనే వేలం వేసి అమ్మేయగా.. అక్కడక్కడా చిన్న చిన్న ప్లాట్లు మిగిలిపోయాయి. మిగిలిపోయిన వాటితో పాటు గతంలో నిర్వహించిన వేలంలో కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాని స్థలాలను కూడా.. గుర్తించి అమ్మకానికి పెట్టారు. ఈ స్థలాల విక్రయం ద్వారా రూ. 60 నుంచి రూ. 65 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే.. జనవరిలోనే రెండు దఫాలుగా 31 స్థలాలకు వేలం నిర్వహించనుండగా.. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5న మిగిలిన 42 స్థలాలకు వేలం వేయాలని అధికారులు నిర్ణయించారుఇవే కాకుండా.. గ్రేటర్ హైదరాబాద్‌లో ఖాళీగా ఉన్న ప్లాట్లు, ఫ్లాట్లు, అసం పూర్తిగా ఉన్న అపార్టుమెంట్లను.. మార్చిలో మరోసారి పెద్ద సంఖ్యలో వేలం వేసేందుకు అధికారులు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం తక్కువ విస్తీర్ణంతో ఉన్నవాటితో పాటు కొన్నేళ్ల నుంచి ఖాళీగా ఉన్న వాటిని అమ్మేయాలని నిర్ణయించుకున్నట్టు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. మార్చిలో సుమారు 2 వేలకు పైగా స్థలాలు వేలం పరిధిలోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

# కుంభమేళలో పోటెత్తున్న నాగసాధ్వీలు

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభం ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ మహా కుంభ్ ఫిబ్రవరి 26న ముగుస్తుంది. ఈసారి 40 కోట్ల మంది భక్తులు గంగా-యమునా, సరస్వతిల త్రివేణి సంగమం వద్ద విశ్వాసం పొందేందుకు దాదాపు 45 రోజుల పాటు జరిగే మహా కుంభం లో పాల్గొంటున్నారు. ఈ త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సాధువులు, ఋషులు తరలివస్తున్నారు. ఇక ప్రతిసారీ కుంభానికి వచ్చే నాగ సాధువులు ప్రజల్లో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఉంటారు. నాగ సాధువులు లేకుండా కుంభాన్ని ఊహించలేము. అఘోరీలు, నాగ సాధువులు కుంభమేళాలో చర్చలో ఉండటం కూడా కామన్. నాగ సాధువుల వేషధారణ, ఆహారం సామాన్యులకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. పురుషుల లాగే స్త్రీలు కూడా నాగ సాధువులే. అయితే ఈ సాధ్వీల గురించి మనం ఇప్పుడు కొన్ని విషయాలు తెలుసుకుందాం.మగ నాగ సాధువుల మాదిరిగానే, ఆడ నాగ సాధ్వి కూడా ప్రాపంచిక అనుబంధాలకు దూరంగా జీవిస్తుంది. ఆమె తన కుటుంబ జీవితాన్ని విడిచిపెట్టి, తన జీవితాంతం భగవంతుని ఆరాధనలో మాత్రమే గడుపుతుంది. వారికి, సంబంధాలు, అనుబంధాలు, డబ్బు, ఆస్తి మొదలైనవి ఎటువంటి ప్రాముఖ్యత ఉండవు. నాగ సాధువులు కావడానికి, మహిళలు దాదాపు 10 నుంచి 15 సంవత్సరాల వరకు బ్రహ్మచర్య ప్రతిజ్ఞను పాటించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సాధ్వి అయ్యే ప్రక్రియ ప్రారంభమవుతుంది. గృహస్థ జీవితాన్ని పూర్తి చేసిన లేదా గృహస్థం చేసుకోని స్త్రీలు మాత్రమే నాగ సాధువులు అవడానికి అవకాశం ఉంటుంది.ఇది మాత్రమే కాదు, కొన్ని కారణాల వల్ల కుటుంబ జీవితాన్ని వదులుకున్న స్త్రీలు నాగ సాధువులుగా మారవచ్చట. అలాంటి స్త్రీలు తమను తాము భగవంతునికి అంకితం చేసుకున్నారని, కుటుంబ జీవితంలోకి తిరిగి రాలేరని తమ గురువుకు నిరూపించుకోవాలి. అప్పుడు మాత్రమే వారిని సాధువులుగా అంగీకరిస్తారు.మహిళా నాగ సాధువులు కొన్ని పెద్ద అఖారా లేదా ఇతర వాటితో సంబంధం కలిగి ఉంటారు. అయితే, వారికి నివసించడానికి ప్రత్యేక ఆశ్రమం కూడా ఇస్తారు.

వారి ఆశ్రమంలో ఇతర మహిళా సాధ్వీలతో కలిసి తన జీవితాన్ని గడుపుతుంటారు. కుంభమేళా సందర్భంగా అఖారాలో వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. ఇది మాత్రమే కాదు. పురుష నాగ సాధువులు కుంభ స్నానం చేసినప్పుడు, ఆ తర్వాత వారు పవిత్ర నది నీటిలో స్నానం చేసి పుణ్యం పొందాలి.ప్రతి రోజు మహిళలు నాగ సాధువులు కావడానికి కఠినమైన సాధన ను అనుసరించాలి. బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేచి శివుని జపం చేయాలి. సాయంత్రం పూట దత్తాత్రేయుడిని పూజించాలి. ఇదిలా ఉంటే మధ్యాహ్నం పూట భోలేనాథ్‌ను స్మరించుకోవడం కూడా అవసరం. ఆడ నాగ సాధువులు తమ ఆహారంలో శాఖాహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇందులో వేరులు, పండ్లు, పువ్వులు, ఆకులు, మూలికలు ఉంటాయి. వారు నూనె, వేయించిన ఆహారాన్ని తినకూడదు.

# కేటీఆర్ కు మరో తలనొప్పి

హైదరాబాద్: ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ అధికారులు దూకుడుగా విచారణ జరుపుతున్నారు. తాజాగా ఏసీబీ అధికారులు కేసులో కీలకంగా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ అనే కంపెనీకి నోటీసులు జారీ చేశారు. ఈ కంపెనీ ఫార్ములా ఈ రేసు కు మొదటి సీజన్ కు స్పాన్సర్ గా వ్యవహరించారు. తర్వాత వైదొలగింది. అందుకే ప్రభుత్వం నుంచి స్పాన్సర్ షిప్ ను చెల్లించాల్సి వచ్చింది. ఏస్ నెక్ట్స్ జెన్ తో పాటు గ్రీన్ కో ఎండీ అనిల్ చలమలశెట్టికి నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 18న విచారణకు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్ సహా అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ విచారించింది. ఇప్పుడు అనిల్ చలమలశెట్టికి కూడా నోటీసులు ఇవ్వడంతో ఈ కేసును కొలిక్కి తెచ్చేందుకు ఏసీబీ దర్యాప్తు దూకుడుగా జరుపుతోంది. గ్రీన్ కో కంపెనీకి ఏస్ నెక్ట్స్ జెన్ సబ్సిడరీ కంపెనీ. ఇప్పటికే ఈ కేసులో ఆ సంస్థల ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. కంపెనీ ఏర్పాటు వెనుక ఉద్దేశాలు..స్పాన్సర్ షిప్ నుంచి తప్పుకోవడం అదే సమయంలో బీఆర్ఎస్ కు ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వడం తదితర అంశాలపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. త్వరలో కేటీఆర్ కు కూడా మరోసారి నోటీసులు జారీ చేసే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఈడీ విచారణ తర్వాత ఏసీబీ అధికారులు కేటీఆర్కు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. కేటీఆర్ ను అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి సమక్షంలో విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో అర్వింద్ కుమార్ అప్రూవర్ గా మారతారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సుదీర్ఘ సర్వీస్ ఉన్న తాను.. నిబంధనలకు విరుద్ధంగా ఏమీ చేయలేదని అంతా కేటీఆర్ చెప్పినట్లు గానే చేశానని. చెబుతున్నారు. అదే క్రమంలో జరిగిన వివరా లన్నీ చెబుతానని తనను అరెస్టు చేయవద్దని ఆయ కోరుతున్నట్లుగా తెలుస్తోం ది. ఈ ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో డబ్బులు చెల్లించక ముందు ఎలాంటి ఒప్పందం లేదు. డబ్బులు చెల్లించిన తర్వాతనే ఒప్పందాలు చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏస్ నెక్ట్స్ జెన్ స్పాన్సర్ షిప్ ఉపసంహరించుకోవడం కూడా కుట్రపూరితం అన్న అనుమానాలు రావడంతో ఆ దిశగా కూడా ఏసీబీ దర్యాప్తు జరుపు తోంది. ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేసేందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించ డంతో కేటీఆర్ ను అరెస్టు చేయడానికి ఎలాంటి ఆటంకాలు లేవు. అయితే ఈ వ్యవహారంలో అందర్నీ పూర్తి స్థాయిలో ప్రశ్నించిన తర్వాతనే అరెస్టుల గురించి ఏసీబీ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

# వేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ

హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు సర్వే పూర్తి కావొచ్చింది. గ్రామసభల ద్వారా అర్హుల జాబితాలను సిద్ధం చేస్తారు. అయితే ఈ జాబితాలకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది.తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సర్వేయర్లు వివరాలను సేకరిస్తున్నారు. దాదాపు సర్వే పూర్తి కావొచ్చింది. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో ప్రతిదీ ఎంట్రీ చేస్తున్నారు. మరోవైపు లబ్ధిదారులఎంపిక దిశగా కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున మంజూరు చేయనున్నారు. రానున్న నాలుగేళ్లలో అర్హులందరికీ గృహాలను నిర్మించే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు ఇస్తారు. ఈ డబ్బులను నాలుగు దశల్లో విడతల వారీగా లబ్ధిదారుడి ఖాతాలో వేస్తారు. అయితే లక్షల సంఖ్యలో దరఖాస్తులు ఉండటంతో.. అసలైన అర్హులను గుర్తించటం ప్రభుత్వానికి సవాల్ గా మారిందనే చెప్పొచ్చు. సర్వేలో పథకానికి ఎంపికయ్యే అర్హతలు ఉన్న దరఖాస్తు దారుడిని గుర్తిస్తారు. గ్రామాల వారీగా పేర్లు ఖరారవుతాయి. వీరి వివరాలను ఇందిరమ్మ కమిటీలు పరిశీలించే అవకాశం ఉంది. అంతేకాకుండా? ఈ జాబితాను గ్రామసభ ముందుంచి? ఆమోదముద్ర వేస్తారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామసభలు కీలకంగా పని చేయనున్నాయి. ఇంతటంతో కాకుండా? ఎంపికైన జాబితాను ఇంచార్జీ మంత్రికి అందించాల్సి ఉంటుంది. ఆపై ఇంఛార్జీ మంత్రి ఆమోదం కూడా తప్పనిసరి చేశారు. ఇదే విషయాన్ని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి కూడా వెల్లడించారు.ఈ జాబితాలకు ఇంఛార్జీ మంత్రి ఆమోదం తర్వాత.. ఈ లిస్టులు జిల్లా కలెక్టర్ వద్దకు చేరుతుంది. జిల్లా కలెక్టర్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే జాబితాలు విడుదలవుతాయి. వీరే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అవుతారు.ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదుల స్వీకరణకు ప్రభుత్వం ప్రత్యేక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు... పీఛే మూడ్

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాల్లో మార్పు కనిపించింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిని బీఆర్ఎస్ హైకమాండ్ కు అత్యంత సన్నిహితులైన వారు ఉన్నారు. అదే సమయంలో ఇంకా చాలా మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని గతంలో కేసీఆర్ చేసినట్లుగా బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపుల నెంబర్ పది మందితోనే ఆగిపోయింది. ఇప్పుడు చేరిన ఆ పదిమందిలోనూ కొంత మంది వెనక్కి వెళ్తునారన్న ప్రచారం ఊపందుకుందిదానం నాగేందర్ కాంగ్రెస్ కు మెల్లగా దూరమవుతున్నారని ఆయన మాటల్ని బట్టి రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి కిషన్ రెడ్డికి గట్టిపోటీ ఇచ్చారు. అయితే తనకు కాంగ్రెస్ సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. అసలు పట్టించుకోవడంలేదన్న ఉద్దేశంతో మళ్లింది కొత్త కొత్త ప్రకటనలు ప్రారంభించారు. కేటీఆర్ ప్రకటనలను సమర్థిస్తూ మీడియాతో మాట్లాడుతున్నారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని.. అందుకే తాము నిధులు మంజూరు చేశామని కేటీఆర్ చెబుతున్నారు. ఇదే వాదనను దానం నాగేందర్ సమర్థించారు. పార్ములా ఈ వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్నారు. అదే సమయంలో హైడ్రా పై కూడా నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల ప్రజలకు.. హైదరాబాద్‌కు చాలా నష్టం జరుగుతోందన్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆయన కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీలో కేటీఆర్ పై బూతులు మాట్లాడిన వైనం, హెచ్చరించిన వైనం తప్పేనని.. ఆ విషయంలో తాను కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిసి క్షమాపణలు చెప్పానని అంటున్నారు. దానం నాగేందర్ తీరు చూస్తే.. ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వస్తున్నారు. గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ తో మళ్లీ టచ్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకించింది. పార్టీలో చేరిన తర్వాత కూడా ఎవరూ ఆయనను కలిసేందుకు రాలేదు. చివరికి ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన సరితా తిరుపతయ్య కూడా ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు అంగీకరించలేదు. వీరెవరినీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సముదాయించలేదని.. కాంగ్రెస్ లో ఇమడలేని పరిస్థితులు కల్పిస్తున్నారని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భావిస్తున్నారు. అప్పట్లోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనతో చర్చించి.. రాజకీయంగా హడావుడి నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దని నచ్చచెప్పారు. కారణం ఏదైనా పది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరిపోయారు. ఇప్పుడు వారు అధికార పార్టీగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చినా నెరవేర్చకపోయినా.. అధికార పార్టీ ఎమ్మెల్యే అనే హోదా మాత్రం ఉంటుంది. ఈ కారణంగా ఎమ్మెల్యేలు వెనక్కి వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపించరని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు వెనక్కి వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు కానీ అది జరగదని అంటున్నారు.పైగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరికొంత మంది ఎమ్మెల్యేలు త్వరలోనే వచ్చి కాంగ్రెస్ లో చేరుతారని అంటున్నారు.

# కొండెనిక్కిన ఆయిల్ ధరలు

హైదరాబాద్: మలేషియా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పతనం కారణంగా, దేశీయ చమురు-నూనె గింజలపై తీవ్ర ప్రభావం పడింది. దేశంలోని చమురులో ఆవాలు-నూనె గింజలు, వేరుశెనగ నూనె, సోయాబీన్ నూనె, ముడి పామాయిల్, పత్తి గింజల నూనె ధరలు పెరిగాయి. నూనెగింజల మార్కెట్‌లో నష్టాలు చవిచూశాయి. అయితే ఇవాళ కాస్త నూనె గింజల ధరలు మెరుగుపడుతుండగా, వేరుశనగ నూనె గింజలు, సోయాబీన్ నూనె గింజల ధరలు మునుపటి స్థాయిలోనే ఉన్నాయి. దేశీయంగా ఎడిబుల్ ఆయిల్స్ ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఆవాల బంపర్ ఉత్పత్తి జరుగుతున్న తరుణంలో ఇదీ పరిస్థితి. ఇప్పటికీ ఆవాల నూనె కిలోకు పది రూపాయలు పెరిగింది. ఈ విధంగా వేరుశెనగ నూనె ధరలు రూ. 15 నుంచి 20 పెరగ్గా, శుద్ధి చేసిన సోయాబీన్ ధరలు కూడా రూ. 10 నుంచి 15 వరకు పెరిగాయి. విదేశీ నూనెలు కూడా పెరిగాయి. ప్రభుత్వ నియంత్రణ కొరవడడంతో వంటనూనెల ధరలు స్పెక్యులేటర్లపైనే ఆధారపడి ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే నూనెల ధరలు కూడా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారమలేషియా ఎక్స్ఛేంజ్‌లో క్షీణత కొనసాగుతోంది. చికాగో ఎక్స్ఛేంజ్‌లో మెరుగుదల ఉంది. వచ్చే నెలలో మార్కెట్లకు కొత్త ఆవాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆవాలు, కందుల ధరలు తగ్గుముఖం పట్టినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఆవాలు ఈసారి ఎటువంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోలేదు. ఎందుకంటే ఊంఈఇఆ, ఔంఈఇఆ వంటి సహకార సంస్థలు చాలా నియంత్రణలో మార్కెట్‌లో ఆవాల స్టాక్‌ను విడుదల చేశాయి. 2024-25 సంవత్సరం (నవంబర్-అక్టోబర్) మొదటి రెండు నెలల్లో భారతదేశం ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిలో 13.03 శాతం పెరుగుదల నమోదు చేసింది.ఇటీవలి కాలంలో వేరుశనగ, పత్తి గింజల ధరల్లో మెరుగుదల కనిపించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అన్ని రాష్ట్రాల్లోనూ ఈ నూనె గింజల ధరల్లో క్వింటాల్‌కు రూ. 15-20 మెరుగుపడడం, ఈ నూనె గింజల ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గడం, వేరుశనగ నూనె, పత్తి గింజల తగ్గుదలకు ప్రధాన కారణం. నూనె. సోయాబీన్ డీగమ్ ఆయిల్ దిగుమతికి కిలోకు రూ. 102 వస్తుందని మార్కెట్ వర్గాలు తెలిపారు. కానీ డబ్బు సమస్య కారణంగా దిగుమతి దారులు ఈ నూనెను ఓడరేవుల్లో కిలో రూ. 97 ధరకు విక్రయిస్తున్నారు. ఈ తక్కువ ధరకు విక్రయించడం వల్ల సోయాబీన్ నూనె ధరలు తగ్గుతున్నాయి. మలేషియా ఎక్స్ఛేంజ్ పతనం కాకుండా, అధిక ధరలకు కొనుగోలు చేయకపోవడంతో సీపీఓ, పామోలిన్ ఆయిల్ ధరలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ నూనెల ధరలు మాత్రమే ఎక్కువగా ఉన్నాయని, వాస్తవానికి కొనుగోలుదారుల కొరత చాలా ఎక్కువగా ఉందంటున్నారు మార్కెట్ వర్గాలు.మలేషియాలో పామ్, పామోలిన్ ఆయిల్ పై దిగుమతి సుంకం ధరలలో హెచ్చుతగ్గుల గురించి మన చమురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే నూనె-నూనె గింజల ఉత్పత్తిని పెంచడం అసాధ్యం. తలసరి ఎడిబుల్ ఆయిల్ వినియోగం చాలా తక్కువగా ఉన్నందున ఎడిబుల్ ఆయిల్ ధర స్వల్పంగా పెరిగితే బడ్జెట్ చెడిపోతుందనే అపోహ క్రియేట్ చేశారన్నారు. అందుకు భిన్నంగా ఏళ్ల తరబడి స్తబ్దుగా ఉన్న ధరలతో సతమతమవుతున్న ఎడిబుల్ ఆయిల్ ధరల పెంపునకు శ్రీకారం చుట్టడం వల్ల నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు రైతులను పురికొల్పడంతోపాటు దేశంలోని విలువైన విదేశీ మారకద్రవ్య వ్యయాన్ని తగ్గించవచ్చు.ఆవాలు నూనె గింజలు ? క్వింటాల్‌కు రూ. 6,550-6,600. వేరుశనగ క్వింటాల్‌కు రూ. 5,850-6,175.వేరుసెనగ నూనె మిల్లు డెలివరీ (గుజరాత్) ? క్వింటాల్‌కు రూ. 13,850. వేరుశనగ శుద్ధి చేసిన నూనె ? టిన్‌కు రూ. 2,105-2,405. ఆవాల నూనె దాద్రీ ? క్వింటాల్‌కు రూ. 13,550. ఆవాలు పక్కి ఘనీ ఒక్కో టిన్ రూ. 2,300-2,400. ఆవాలు కచ్చి ఘనీ ఒక్కో టిన్ రూ. 2,300-2,425. నువ్వుల నూనె మిల్లు డెలివరీ క్వింటాల్‌కు రూ. 18,900-21,000. సోయాబీన్ ఆయిల్ మిల్లు డెలివరీ ఢిల్లీ ? క్వింటాల్‌కు రూ. 13,500. సోయాబీన్ మిల్ డెలివరీ ఇండోర్ ? క్వింటాల్‌కు రూ. 13,300. సోయాబీన్ నూనె దేగం, కండ్ల ? క్వింటాలుకు రూ. 9,650. సీపీఓ మాజీ కండ్ల ? క్వింటాల్‌కు రూ. 12,950. పత్తి గింజల మిల్లు డెలివరీ (హర్యానా) ? క్వింటాల్‌కు రూ. 12,100. పామోలిన్ ఖీఃఆ, ఢిల్లీ ? క్వింటాల్‌కు రూ. 14,200. పామోలిన్ ఎక్స్-కాండ్లా ? క్వింటాల్‌కు రూ. 13,300 (ఊు లేకుండా). సోయాబీన్ ధాన్యం ? క్వింటాల్‌కు రూ. 4,400-4,450. సోయాబీన్ లూజ్ ? క్వింటాల్‌కు రూ. 4,100-4,200.

# కొత్త రేషన్ కార్డు దరఖాస్తు ఎలా అంటే

నల్గొండ: తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి. లక్షలాది కుటుంబాలు ఎంతో కాలంగా కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయి. దీంతో కొత్త కార్డుల జారీ దిశగా సర్కారు ముందడుగు వేసిందిమంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది.దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత.. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు.మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు..ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు.ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు.మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే.. అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి. అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి..ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత.. ప్రింట్ అవుట్ తీసుకోవాలి. దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి..అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలెడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి.. నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు. దీంట్లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.

# జకోవిచ్, సబలెంక ముందుకు

## నాలుగో రౌండ్‌లో గాఫ్, జ్వరేవ్, అల్కరాజ్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అరినా సబలెంక (బెలారస్), మూడో సీడ్ కొకొ గాఫ్ (అమెరికా) నాలుగో రౌండ్‌కు చేరుకున్నారు. అయితే ఏడో సీడ్ జెస్సికా పెగులా (అమెరికా) మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. 11వ సీడ్ పౌలా బడోసా (స్పెయిన్), 18వ సీడ్ డొనా వెకిక్ (క్రొయేషియా) తదితరులు మూడో రౌండ్‌లో విజయం సాధించారు. పురుషుల సింగిల్స్ విభాగంలో రెండో సీడ్ అలెగ్జాండర్ (జర్మనీ), మూడో సీడ్ కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్), ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) తదితరులు నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. మాజీ ఛాంపియన్ జకోవిచ్ మూడో రౌండ్‌లో 61, 64, 64తో టొమస్ మచాక్ (చెక్)ను ఓడించాడు.

ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన జకోవిచ్ ఏ దశలోనూ ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇవ్వలేదు. రెండో సీడ్ జ్వరేవ్ కూడా అలవోకగా విజయం సాధించాడు. బ్రిటన్ ఆటగాడు జాకబ్‌తో జరిగిన మూడో రౌండ్‌లో జ్వరేవ్ 63, 64, 64తో జయకేతనం ఎగుర వేశాడు. కాగా, అల్కరాజ్ మాత్రం కాస్త చెమటోడ్చి నెగ్గాడు. మూడో రౌండ్‌లో అల్కరాజ్ 62, 64, 67,62తో నూనో బోర్గెస్(పోర్చుగల్)ను ఓడించాడు. ఇతర పోటీల్లో 15వ సీడ్ డ్రాపర్ (బ్రిటన్), 12వ సీడ్ పాల్ (అమెరికా) తదితరులు విజయం సాధించారు. మహిళల విభాగంలో మూడో సీడ్ గాఫ్ 64, 62తో ఫెర్నాండేజ్ (కెనడా)ను ఓడించింది. టాప్ సీడ్ సబలెంక 76, 64తో క్లారా టౌసన్ (డెన్మార్క్)పై అతి కష్టంతో విజయం సాధించింది. బడోసా కూడా మూడో రౌండ్‌లో చెమటోడ్చక తప్పలేదు. కొస్టియుక్ (ఉక్రెయిన్)తో జరిగిన పోరులో బడోసా 64, 46, 63తో జయభేరి మోగించింది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ఎంపిక




హైదరాబాద్: వచ్చే నెల ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ నియంత్రణా మండలి (%దీజజ×%) తమ జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన బలమైన జట్టును ఎంపిక చేసింది. వెన్నునొప్పి గాయం కారణంగా బోర్డర్– గవాస్కర్ ట్రోఫీలో ఆఖరి టెస్ట్ నుంచి వైదొలిగిన స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులో చేరాడు. అలాగే, వన్డే ప్రపంచ కప్ అనంతరం జట్టుకు దూరమైన మరో భారత పేసర్ మహ్మద్ షమీ జట్టులో చోటు సంపాదించాడు.

జట్టు ఇదే..

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, షమీ, అర్షదీప్ సింగ్

# 'రంజీ ట్రోఫీ ఆడుతున్నారా?' - రోహిత్ శర్మ సమాధానమిదే



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. ఇటీవలే ముంబయి రంజీ జట్టుతో కలిసి సాధన చేసిన సంగతి తెలిసిందే. దీంతో అతడు త్వరలోనే ప్రారంభం కానున్న రంజీ మ్యాచ్ లకు అందుబాటులో ఉంటాడా లేదా అని గత మూడు నాలుగు రోజులుగా క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది.

అయితే ఎట్టకేలకు ఈ విషయంపై రోహిత్ శర్మ స్పష్టత ఇచ్చాడు. ఏం చెప్పాడంటే కెప్టెన్ రోహిత్ శర్మ గత కొద్ది రోజులుగా పేలవ ఫామ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో తాను ఆడిన మూడు మ్యాచ్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు రోహిత్. పేలవ ఫామ్ కారణంగా ఆఖరి టెస్టుకు దూరంగా కూడా ఉన్నాడు. ఇదే సమయంలో హిట్ మ్యాన్ తో పాటు ఇతర స్టార్ క్రికెటర్లు కూడా పరుగులు చేయలేక ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలోనే బీసీసీఐ.. ఆటగాళ్లందరూ ఫామ్ అందిపుచ్చుకునేందుకు కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని నిబంధనను తీసుకొచ్చింది.

దీంతో రిషభ్ పంత్, శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్.. పలువురు క్రికెటర్లు రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నారు. విరాట్ కోహ్లీ మాత్రం మెడ నొప్పి కారణంగా అందుబాటులో ఉండడని తెలిసింది. ఇలా దాదాపుగా అందరి గురించి స్పష్టత వచ్చినప్పటికీ రోహిత్ రంజీ ఆడటంపై క్లారిటీ రాలేదు. అయితే ఎట్టకేలకు నేడు(జనవరి 18) ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు హిట్ మ్యాన్.

ఇంగ్లాండ్ వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ప్రకటన కోసం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో తాను రంజీలో అందుబాటులో ఉ ండే విషయంపై మాట్లాడాడు. 'నేను రంజీ ఆడతాను' అని స్పష్టత ఇచ్చాడు. కాగా, జమ్ముకశ్మీర్‌తో ముంబయి రంజీ మ్యాచ్ ఈ నెల 23న ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ ఆడే అవకాశం ఉ ంది. రోహిత్ చివరగా 2015లో రంజీ మ్యాచ్ ఆడాడు.

# 7 ఇన్నింగ్స్‌ల్లో 752 పరుగులు..

# ఆశ మాషి కాదు: సచిన్ టెండూల్కర్



టీమిండియా వెటరన్ బ్యాటరన్ కరుణ్ నాయర్‌పై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఏడు ఇన్నింగ్స్‌ల్లో ఐదు సెంచరీలు నమోదు చేయడం ఆశ మాషి వ్యవహారం కాదని ..

ఎంతో కఠోర శ్రమ, అంకితభావం ఉంటే తప్పా ఈ గణంకాలను నమోదు చేయలేమని లిటిల్ మాస్టర్ అభిప్రాయపడ్డాడు. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ఇలానే ముందుకు సాగాలని సచిన్ ఆక్షాంక్షించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో కరుణ్ నాయర్ సంచలన ప్రదర్శన కనబరుస్తున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీలో విదర్భ జట్టుకు సారథ్యం వహిస్తున్న కరుణ్ నాయర్.. ఇప్పటి వరకు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 112 నాటౌట్, 44 నాటౌట్, 163 నాటౌట్, 112, 122 నాటౌట్, 88 నాటౌట్‌లతో మొత్తం 752 పరుగులు చేశాడు.


75.2 సగటుతో ఐదు సెంచరీలతో పాటు ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు ఇన్నింగ్స్‌ల్లో అతను ఒకే ఒక్కసారి మాత్రమే ఔటవ్వడం విశేషం. ఈ ప్రదర్శన నేపథ్యంలో కరుణ్ నాయర్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత వన్డే జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇప్పటికే దినేశ్ కార్తీక్, హర్భజన్ సింగ్ వంటి మాజీ ఆటగాళ్లు కరుణ్ నాయర్‌కు అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేయగా.. తాజాగా సచిన్ అతన్ని ఎక్స్‌వేదికగా అభినందించాడు.

సరిగ్గా ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించే ముందే సచిన్.. కరుణ్ నాయర్‌ను కొనియాడుతూ ట్వీట్ చేయడం చర్చనీయాంశమైంది.

'కేవలం 7 ఇన్నింగ్స్‌ల్లో ఐదు సెంచరీలతో 752 పరుగులు చేయడం అసాధారణం కరుణ్ నాయర్. ఇలాంటి గణంకాలు కేవలం ఒక్క రోజులోనే సాధ్యం కావు. ఇందుకు ఆట పట్ల అంకిత భావంతో పాటు ఇష్టం ఉండాలి. కఠిన శ్రమతోనే ఇలాంటి ప్రదర్శనలు సాధ్యమవుతాయి. ఇలానే ధైర్యంగా ముందుకు సాగుతూ.. ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకో..'అని ఎక్స్ వేదికగా సచిన్ పేర్కొన్నాడు.

మరికొద్ది సేపట్లోనే ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టును ప్రకటించనున్నారు. ఇప్పటికే అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ, కెప్టెన్ విరాట్ కోహ్లీ ముంబైలోని వాంఖడే మైదానంలో సమావేశమయ్యారు. మరికాసేపట్లోనే మీడియా ముందుకు వచ్చి జట్టును వెల్లడించనున్నారు.

# ఆ సత్తా లేకపోవడంతోనే సిరాజ్‌ను పక్కనపెట్టాం: రోహిత్ శర్మ




డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసే సామర్థ్యం లేకపోవడంతోనే మహమ్మద్ సిరాజ్‌ను పక్కనపెట్టామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగే భారత జట్టును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ శనివారం ప్రకటించాడు.

రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అజిత్ అగార్కర్.. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు వివరాలను వెల్లడించాడు. అయితే ఈ జట్టులో హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకున్నారు. ఈ ఎంపికపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రోహిత్ శర్మ వివరణ ఇచ్చాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉండటంతోనే సిరాజ్‌కు బదులు అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంచుకున్నామని రోహిత్ శర్మ తెలిపాడు. సిరాజ్ కొత్తబంతితో రాణించినట్లు పాత బంతితో రాణించలేదని, డెత్ ఓవర్లలో ప్రభావం చూపలేదన్నాడు.

బుమ్రాపై క్లారిటీ లేకపోవడంతోనే..

'బుమ్రా ఆడుతాడా? లేదా? అనేదానిపై స్పష్టత లేదు. కాబట్టి మేం కొత్త బంతితో పాటు డెత్ ఓవర్లలో సమర్థవంతంగా రాణించే బౌలర్‌ను తీసుకోవాలనుకున్నాం. ఈ క్రమంలోనే పవర్ ప్లేతో పాటు బ్యాక్‌ఎండ్‌లో బౌలింగ్ చేయగల అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంపిక చేశాం. షమీ.. కొత్త బంతితో ఎలా రాణిస్తాడో మన అందరికి తెలిసిందే. సిరాజ్ మాత్రం కొత్త బంతితో రాణించినట్లుగా తర్వాత రాణించలేదు. పాత బంతితో పెద్దగా ప్రభావం చూపలేదు. సిరాజ్ దూరమవ్వడం దురదృష్టమే. కానీ మాకు మరో ఆప్షన్ లేదు. ప్రస్తుతం జట్టులో ఉన్న బౌలర్లు కొత్త బంతితో పాటు మిడిల్, బ్యాక్‌ఎండ్‌లో కూడా రాణించగలరని అనుకుంటున్నా.

అనుభవం లేకున్నా..

అర్ష్‌దీప్ సింగ్ ఎక్కువగా వన్డేలు ఆడలేదు. కానీ సుదీర్ఘకాలంగా అతను వైట్‌బాల్ సెటప్‌లో ఉన్నాడు. అతనికి అనుభవం లేదని చెప్పడం నాకు సౌకర్యంగా లేదు. టీ20ల్లో అతను తీవ్ర ఒత్తిడిలో బౌలింగ్ చేశాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో షమీ ఓ లెజెండ్. విభిన్నమైన బౌలర్ కావాలనే హర్షిత్‌ను తీసుకున్నాం. అతనికి ఆ సామర్థ్యం ఉందని నిరూపించుకున్నాడు. అందుకే అతనికి అండగా నిలిచాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆడే భారత జట్టు:

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్

# అందుకే కరుణ్ నాయర్‌ను తీసుకోలేదు: అజిత్ అగార్కర్




టీమిండియాలోకి మళ్లీ తనకు చోటు దక్కుతుందని ఆశపడిన కరుణ్ నాయర్ కు నిరాశ ఎదురైంది. తాజాగా ప్రకటించిన ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్, ఇంగ్లాండ్ వన్డే సిరీస్ జట్టులో అతడికి చోటు దక్కలేదు. అయితే కరుణ్ నాయర్ ను ఎందుకు ఎంపిక చేయలేదో వివరించాడు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్. అలానే విజయ్ హజారే ట్రోఫీలో అతడి కనబరిచిన ప్రదర్శనను ప్రశంసించాడు.

విజయ్ హజారే ట్రోఫీలో అతడు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మేం అతడి గురించి చర్చించాం. 700కు పైగా పరుగులు చేయడం అంటే మాములు విషయం కాదు.

అది ప్రత్యేకమైన ప్రదర్శన. కానీ ఇది 15 మందితో కూడిన జట్టు మాత్రమే. కాబట్టి ప్రస్తుత జట్టులో ప్రతిఒక్కరికీ అవకాశం కల్పించడం కష్టం. ఒకవేళ ఎవరైన గాయపడితే అప్పుడు అతడి పేరును పరిశీలిస్తాం. అని అగర్కార్క పేర్కొన్నాడు.

కాగా,కరుణ్ నాయర్ రీసెంట్ గా విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శనతో చెలరేగి ఆడాడు. ఏడు ఇన్నింగ్స్ లో 752 యావరేజ్ తో 752 పరుగులు చేశాడు. 112 నాటౌట్, 44 నాటౌట్, 163 నాటౌట్, 112, 122 నాటౌట్, 88 నాటౌట్ ఇవీ అతడి స్కోర్లు . వీటిలో ఏకంగా ఐదు సెంచరీలు ఉండటం విశేషం. దీంతో ప్రపంచ క్రికెట్ దృష్టిని అతడు ఆకర్షించాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో కరుణ్ నాయర్‌కు అవకాశం కల్పించాలని విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని తెలిపారు. కరుణ్ నాయర్ కూడా తనను ఎంపిక చేస్తే అద్భుతంగా రాణిస్తానని పేర్కొన్నాడు. కానీ ఇప్పుడతడికి నిరాశే ఎదురైంది.

ఇకపోతే ఫిబ్రవరి 6 నుంచి 12 మధ్య ఇంగ్లాండ్ – టీమిండియా మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభం కానుంది.

# మహిళల ప్రపంచకప్ షురూ




క్రికెట్ ప్రియులను అలరించేందుకు మహిళల క్రికెట్ లో మరో మెగా ఈవెంట్ సిద్ధమైంది. మలేసియా వేదికగా అండర్–19 టీ20 వరల్డ్ కప్ మొదలైంది. మహిళల క్రికెట్‌కు మరింత తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో ఐసీసీ దీనిని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.

రెండేళ్ల క్రితం జరిగిన ఐసీసీ మహిళల అండర్–19 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన యువ భారత్... ఈ సారి కూడా ట్రోఫీని ముద్దాడాలనే పట్టుదలతో బరిలోకి దిగింది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూప్‌లుగా విడిపోయి బరిలోకి దిగాయి. గ్రూప్ – ఏలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తో పాటు మలేసియా, శ్రీలంక, వెస్టిండీస్ ఉన్నాయి. నికీ ప్రసాద్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. ఆదివారం తన తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో తలపడనుంది. తెలుగు రాష్ట్రాల నుంచి గొంగడి త్రిష, షబ్నమ్ షకీల్, ధ్రితి కేసరి ఈ ప్రపంచ కప్ బరిలోకి దిగారు. టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా – స్కాట్లాండ్ తలపడనున్నాయి.

జాతీయ జట్టులో చోటు లక్ష్యంగా తెలుగమ్మాయి

గత ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా తరఫున అత్యధిక స్కోరర్‌గా నిలిచింది హైదరాబాద్ అమ్మాయి గొంగడి త్రిష. ఇప్పుడు వరుసగా రెండో సారి ఈ మెగా టోర్నీ బరిలోకి దిగింది. గత నెలలో జరిగిన మహిళల అండర్–19 ఆసియా కప్‌లో భారత జట్టు విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించింది త్రిష. ఈ సారి కూడా మెరుగైన ప్రదర్శన చేసి సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలనే లక్ష్యంతో ఆడుతోంది.

# పంత్, గిల్, యశస్వి 'రంజీ' రికార్డ్స్

## బీట్ చేయడం కష్టమే!!

ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో అంతటా దేశవాళీ క్రికెట్ గురించే చర్చ సాగుతోంది. ఎందుకంటే ప్రతీ క్రికెటర్ దేశవాళీలో కచ్చితంగా ఆడాల్సిందేనని బీసీసీఐ గట్టిగా చెప్పడంతో ప్లేయర్స్ రంజీ మ్యాచ్ ల బరిలోకి దిగేందుకు రెడీ అయ్యారు.

ఒక్కొక్కరిగా టీమిండియా స్టార్స్ అంతా కూడా త్వరలో(జనవరి 23) ప్రారంభం కానున్న రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నారు. నెక్ట్స్ ఇంగ్లాండ్ తో జరగబోయే వన్డే సిరీస్, అలాగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆటగాళ్లు ఫామ్ అందుకోవాలనేది బీసీసీఐ సెలక్టర్ల యోచన. అయితే మెడ నొప్పి కారణంగా రంజీల్లో కోహ్లీ దాదాపుగా ఆడడనే విషయంపై ఓ క్లారిటీ వచ్చేసింది. రోహిత్ పై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, టీమిండియాలో భవిష్యత్ స్టార్ క్రికెటర్లుగా ఎదుగుతోన్న రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ రంజీ గ్రూప్ స్టేజ్ తొలి రౌండ్ లో ఆడతారని తెలిసింది. ఈ నేపథ్యంలో గతంలో పంత్, గిల్, యశస్వి దేశవాళీ క్రికెట్ గణాంకాలను ఓసారి పరిశీలిద్దాం.

యశస్వి జైస్వాల్.. ఓ సంచలనం

యశస్వి జైస్వాల్ ఓ సంచలనం. ఓపెనర్‌గా ప్రత్యర్థులపై ఆధిపత్య ప్రదర్శన చేశాడు. రీసెంట్ గా ఆస్ట్రేలియా పర్యటనలోనూ టీమిండియా టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రంజీ ట్రోఫీలోనూ అదిరే ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. 17 ఏళ్ల వయసులోనే ముంబయి జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు యశస్వి. 2022 సీజన్‌లో కేవలం మూడు మ్యాచులే ఆడి, 83 సగటుతో 498 పరుగులు సాధించాడు. యశస్వి అత్యధిక వ్యక్తిగత స్కోరు 181 కావడం విశేషం. ముంబయి ఫైనల్‌కు అర్హత సాధించడంలోనూ కీలకంగా వ్యవహరించాడు. ఆ తర్వాత భారత జట్టుల్లోకి ఎంట్రీ ఇచ్చిన అతడు.. టెస్టుల్లోనూ మంచి ఓపెనర్‌గా రాణిస్తున్నాడు.

ఓపెనర్ గా అద్భుతం

ప్రస్తుతం గిల్ అత్యంత పేలవ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లోనూ అత్యంత దారుణమైన ప్రదర్శన చేశాడు. అందుకే ఫామ్ కోసం రంజీ బరిలోకి దిగుతున్నాడు. కెరీర్ ప్రారంభంలో పంజాబ్ తరఫున రంజీ ట్రోఫీలో పూర్తి సీజన్‌ను ఆడాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో దాదాపు 104 సగటుతో 728 పరుగులు సాధించాడు. తమిళనాడుపై ఏకంగా 268 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా అద్భుతంగా రాణించాడు. 2018లో అండర్–19 వరల్డ్ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును కూడా అందుకున్నాడు గిల్. ఐపీఎల్‌లోనూ మంచి ప్రదర్శన చేశాడు. టీమిండియాకు ఎంపికైన ప్రారంభరోజుల్లో అద్భుత ప్రదర్శనలు చేశాడు. కానీ ఇప్పుడు రాణించలేకపోతున్నాడు. కాబట్టి ఇప్పుడతడు పేలవ ఫామ్ నుంచి బయటకు రావాలంటే రంజీ ఆటడం ముఖ్యం.

పిన్న వయసులోనే ట్రిపుల్ సెంచరీ

పంత్ చివరిగా 2016–17లో రంజీ ఆడాడు. ఢిల్లీ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన పంత్ 81 సగటుతో 972 పరుగులు చేశాడు. ఇందులో మహారాష్ట్ర జట్టుపై ట్రిపుల్ సెంచరీ (308) కూడా ఉండటం విశేషం. దీంతో రంజీల్లో అతి చిన్న వయసులోనే త్రిశతకం చేసిన బ్యాటర్‌గా పంత్ రికార్డుకెక్కాడు. ఆ తర్వాత సంవత్సరమే టీమిండియా టెస్టు జట్టులోకి అరంగేట్రం చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**